నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
31.12.2025

# తిరుమలలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దొంత రమేష్

## - హుజురాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

**హుజూరాబాద్ నీలగిరి వార్త డిసెంబర్ 30 :**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డిని మాజీ టీపీసీసీ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలను ముఖ్యమంత్రికి వివరించారు అలాగే నియోజకవర్గ అభివృద్ధి కొరకు తగిన విధంగా నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు వొడితల ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైందని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో జమ్మికుంట హుజురాబాద్ నియోజకవర్గాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దొంత రమేష్ ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తన శ్రేయోభిలాషులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని మంగళకరమైన దీవెనలు ప్రజలందరికీ కలగాలని ఆ వైకుంఠనాథుడిని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# రంగసాయిపేట లో మహా పడిపూజ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రంగశాయపేటలోని మహా పడిపూజ మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం బ్రహ్మశ్రీ వేద బ్రాహ్మణులు వేలిది ప్రదీప్ శర్మ వారి ఆధ్వర్యంలో శ్రీ కుంట శ్రీధర్ స్వామి18 నారీకేల గురుస్వామి మహా పడిపూజ కలశపూజ పుష్పాభిషేకలతో అయ్యప్ప స్వామి పడిపూజ మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని భజన మండలి కొల్లూరు యోగానంద గురుస్వామి వారి గానామృతంతో ఆ కాలనీవాసులు అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగింది స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆ నారీకేల స్వామి పూజ నా భూతో నా భవిష్యత్తు అంటూ కనులారా వీక్షించారు ఈ కార్యక్రమం గురు స్వాములు కత్తి ఎల్ల గౌడ్ గురుస్వామి దామర కొండ కరుణాకర్ పాల రంజిత్ కోన్ రెడ్డి నవీన్ రెడ్డి కొక్కొండ అజయ్ సోమ మనోహర్ కోక చలపతి వస్తం బిక్షపతి స్వామి రఘు శ్రీకాంత్ అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు కాలనీ వాసులు పాల్గొని ఈ అయ్యప్ప పడిపూజ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్ల పరిశీలన

## - ఆలయాన్ని తనిఖీ చేసిన ఏఎస్పీ రిత్విక్ సాయి ఐపీఎస్ ఈవో రమాదేవి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

లిమంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా వేములవాడ ఏఎస్పీ రిత్విక్ సాయి ఐపీఎస్, ఆలయ ఈవో రమాదేవి కలిసి మెయిన్ టెంపుల్ క్యూ లైన్లు, పార్కింగ్ ప్లేస్, ఆలయ పరిసర ప్రాంతాలు సహా పలు ముఖ్య ప్రదేశాలను పరిశీలించారు.భక్తుల సౌకర్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.



# కాపవరం సొసైటీ పరిధిలో రు.కోటి రుణం మంజూరు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలోని రైతులకు పాలకమండలి ఏర్పడిన తర్వాత సుమారు కోటి రూపాయల రుణాలను రైతులకు అందజేశామని సొసైటీ చైర్మన్ సుంకర సత్తిబాబు తెలిపారు. మంగళవారం రైతులకు రుణం మంజూరు పత్రాలను అందజేశారు సొసైటీ పరిధిలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని రైతులకు సత్వరమే సహకారం అందించడానికి సొసైటీ పాలక మండలి కృషి చేస్తుందని చైర్మన్ సుంకర సత్తిబాబు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కొవ్వూరు మండల సంయుక్త కార్యదర్శి కాపకాయల సతీష్ సొసైటీ సెక్రెటరీ పి నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.



# యూకె హౌస్ ఆఫ్ లార్డ్స్ గా ఎంపికైన తెలంగాణ బిడ్డ

## - ఉదయ్ నాగరాజుకు ఘన సత్కారం

### - హౌస్ ఆఫ్ లార్డ్స్ శాశ్వత సభ్యునిగా ఎంపిక పట్ల మేధావుల హర్షం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

యూకే పార్లమెంటు హౌజ్ ఆఫ్ లార్డ్స్ (రాజ్యసభ సభ్యులు )గా ఎంపికైన ఉదయ్ నాగరాజున నగరానికి చెందిన అనేక మంది ప్రముఖులు ఘనంగా సత్కరించారు.సబేదారి ఆఫీసర్ క్లబ్ వేడుకల మందిరంలో ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వరరావు,గణేశ్ సారధ్యంలో కన్నుల పండువగా ఈ కార్యక్రమం నిర్వహచారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ చాహట్ బాజ్ పేయ్ మాట్లాడుతూ భారతసంతతికి చెంది తెలంగాణవాసుడై ఉదయ్ నాగరాజు యూకె చట్ట సభ హౌస్ ఆఫ్ లార్డ్స్ గా శాశ్వత సభ్యునిగా ఎంపిక కావడం మన దేశానకి గౌరవం, మన సంతతి వారు విదేశీ చట్ట సభల్లో ప్రాతినిధ్యం పొందడం వల్ల అంతర్జాతీయ సంబంధాల మెరుగుపర్చ డానికి అవకాశం ఏర్పడుతుంది . కఠోరమైన దీక్షతో పనిచేస్తే మాత్రమే అవకాశం ఏర్పడుతుందని ఆమె చెప్పారు. హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు సతీష్ కుమార్ మాట్లాడుతూ హౌజ్ ఆఫ్ లార్డ్స్ గా ఎంపికైన ఉదయ్ నాగరాజు జీవిత సభ్యునిగా నిర్వహించే విధులపై వివరించారు.

వరంగల్ పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థిగా చిన్నతనం నుండే విద్యతో పాటు రాజకీలపై మంచి ఆసక్తి ప్రదర్శించేవారని తెలిపారు.సభలో ప్రసంగించిన అనేక మంది వక్తలు ఉదయ్ యూకెలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అభిలషించారు.అనంతరం ఉదయ్ నాగరాజుతో పాటు సతీమణి గౌరి సంప్రదాయాలను ఘనంగా సత్కరించారు. సన్మానకి బదులిస్తయహౌస్ అఫ్ లార్డ్స్ గా నియామకం పొందిన ఉదయ్ నాగరాజుతాను నక్కల గుట్ట ప్రాంతంలో వుంటు వరంగల్ పబ్లిక్ స్కూలు,సెయింట్ పీటర్స్,పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన విషయం గుర్తు చేశారు. నాడు పాఠశాల టీచర్లు బోధించిన పలు అంశాలు విద్యాపరంగా మంచి విద్యార్థిగా అవకాశం ఇవ్వగ పి.వి.నరసింహారావు,సింగాపురం రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యుల నేపథ్యం రాజకీయాలు కావడం తమ కుటుంబంతో బంధుత్వం తమ తండ్రి స్వర్గీయ హనుమంతరావు,పెద్ద నాన్న స్వర్గీయ రఘురామారావు ఎన్నికల సమయంలో ఆ కుటుంబాలకు ముఖ్య విషయాలలో సేవలు అందించడ వల్ల చిన్ననాడే రాజకీయాల పట్ల ఆసక్తి పెరిగిందని తెలి పారు.




రాంటెక్ లో యింజనీరింగ్ పూర్తి చేసిన తాను యూకెలో డబుల్ డిగ్రీ పొందిన తాను ఉద్యోగం చేస్తూ అక్కడి ప్రధాన రాజకీయ పార్టీల పనితీరును తెలుసుకొని లేబర్ పార్టీలో భాగస్వామ్యం కావడం, గత పదేళ్లకు పై పార్టీ నిర్మాణం కొరకు క్రుషి తనకు పార్లమెంటు ఎన్నికల్లో పోటీచేందుకు అవకాశం వచ్చింది కాని స్వల్ప ఓట్ల ఆధిక్యతతో ఎన్నికల్లో ఓడినా నా సేవలు గుర్తించి అత్యున్నత పదవికి ఎంపిక చేసారని వివరించారు.ప్రతీ అంశంలో సతీమణి గౌరి ప్రోత్సాహం బంధుమిత్రుల సూచనలు సహకారాలు మరువ లేనివని తెలపారు.రాజరిక పాలన వున్న అక్కడి వ్యవస్థ ప్రభువులకు ప్రభుత్వానికి మధ్య ముఖ్య విషయాలలో ప్రభుత్వం తరుపున హౌజ్ ఆఫ్ లార్డ్స్ సభ్యుల పాత్ర వుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మదన్ మోహన్ పి.వి.శివకుమార్ పిన్న, ఎఫ్ఎల్ డీఐ జాతీయ అధ్యక్షుడు పి.వి.రావు,బిజెపి నేత రావు పద్మ అమరేందర్,ఐటిడిఏ మజీ పివో చక్రధర్ రావు,రిటైర్డ్ జడ్జి కల్వల దేవి ప్రసాద్,కుడా మాజీ చేర్మన్ సుందర్ రాజ్,ఏఓయూ మాజీ ఉపకులపతి సీతారామారావు.లయన్ వెంకటరెడ్డి, మనోహర్ రావు, డా.శ్రీకాంత్,పింగిళి శరత్,డా.శిరీష్ ఇటుకాల మున్నా,బిల్డర్లు ప్రేమ్ సాగర్, రాజ్ కుమార్,చరణ్ ,విక్రమ్,కుడా ప్లానింగ్ అధికారి అజిత్ రెడ్డి ప్రభుతలు పాల్గొన్నారు.

# ఆధునిక వైద్య పరీక్షలకు - చిరునామా యోధ డయాగ్నోస్టిక్స్

## - యోధ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ప్రారంభించిన డా. సంధ్యారాణి

**హనుమకొండ నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 30 :**

హనుమకొండ పట్టణ ప్రజలకు నాణ్యమైన విశ్వసనీయమైన ఆరోగ్య పరీక్షలు అందించాలనే లక్ష్యంతో యోధ డయాగ్నోస్టిక్స్ తమ ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన డయాగ్నోస్టిక్ సెంటర్‌ను మంగళవారం ఘనంగా ప్రారంభించింది భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న డయాగ్నోస్టిక్ సేవా సంస్థలలో యోధ డయాగ్నోస్టిక్స్ ఒకటిగా గుర్తింపు పొందుతోంది ఈ కేంద్రాన్ని డా. బి. సంధ్యారాణి (ఎండీ, డీజీఓ) ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించగా, డా. జి. శ్రీలక్ష్మి (డీజీఓ), డా. జి. రమేష్ (ఎండీ, పీడియాట్రిక్స్) పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు అత్యాధునిక వైద్య సాంకేతిక పరికరాలు ఆధునిక ల్యాబొరేటరీలు అనుభవజ్ఞులైన నిపుణుల బృందంతో ఈ కేంద్రం అన్ని రకాల ఆరోగ్య పరీక్షలను ఖచ్చితత్వంతో అందించనుంది ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు ప్రజలకు సమయానికి సరైన వైద్య నిర్ధారణ ఎంతో అవసరమని క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలతో అనేక రుగ్మతలను ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు ప్రజల సౌకర్యార్థం ఇంటి వద్ద నమూనా సేకరణ త్వరిత రిపోర్టులు పారదర్శక ధరల విధానం అమలు చేస్తున్నట్లు యోధ డయాగ్నోస్టిక్స్ నిర్వాహకులు తెలిపారు ఈ కేంద్రం ద్వారా హనుమకొండతో పాటు పరిసర గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు ఈ ప్రారంభోత్సవంతో యోధ డయాగ్నోస్టిక్స్ హనుమకొండ ప్రజల ఆరోగ్య ప్రయాణంలో విశ్వసనీయ భాగస్వామిగా నిలిచి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తన



వంతు కృషి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది.

# క్షేత్రస్థాయి పర్యటనలో ఒకేషనల్ విద్యార్థులు

## - చదువుతోపాటు ఆన్ జాబ్ శిక్షణ
## - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భాను నాయక్
## - ప్రిన్సిపల్ పెరుమాళ్ల యాదయ్య

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 30**

మునగాల:ప్రభుత్వ జూనియర్ కళాశాల సూర్యాపేటకు చెందిన ఒకేషనల్ విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మునగాల మండలం ఇందిరానగర్ లో గల సోలార్ పవర్ ప్లాంట్ ను మంగళవారం సందర్శించారు. ఈకార్యక్రమకు జిల్లావిద్యాధికారి భాను నాయక్,కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య పాల్గొన్నారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధికారి మాట్లాడుతూ కళాశాలలో ఒకేషనల్ విభాగం చదువుతున్న ఎలక్ట్రికల్ టెక్నీషియన్, ఆటోమొబైల్,కన్స్ట్రక్షన్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు చదువుతోపాటు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శిక్షణ పొందుతున్నారు, తరగతి గదిలో నేర్చుకున్న విద్యాబోధన కంటే క్షేత్రస్థాయి పర్యటనలో పలు అంశాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి దీని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వృత్తివిద్య కోర్సులు విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణ ఇస్తున్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ డిసెంబర్ రెండు నెలలపాటు ఆయా కోర్సులకు సంబంధించిన పలు విభాగాల్లో చేత స్థాయిలో శిక్షణ పొందాలని ప్రభుత్వం నిర్ణయించింది ఈ మేరకు కళాశాలకు చెందిన ఒకేషనల్ పలు గ్రూపులు విద్యార్థులు సోలార్ పవర్ ప్లాంట్ నందు పూర్తి స్థాయి అవగాహన నేర్చుకోవడం జరుగుతుంది. ఒకేషనల్ కోర్సులో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటున్నాయి వారు చదివిన కోర్సుకో అనుగుణంగా పలు రంగాల్లో విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయని కళాశాలలో నేర్చుకున్న విద్యాబోధన కంటే క్షేత్రస్థాయిలో ఆన్ జాబ్ శిక్షణ ద్వారా తమకు ఎంతో అనుభూతి వస్తుందని విద్యార్థులు అంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తి విద్యా కోర్సులకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తుంది తక్కువ సమయంలోనే విద్యార్థులు ఏదో ఒక రంగంలో స్థిరపడాలన్న ఉద్దేశంతో ఇంటర్మీడియట్ స్థాయి పలు రకాల వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టింది ఆయన కోర్టులో విద్యార్థులు చేరి క్రమ శిక్షణతో చదువుకుంటూ క్షేత్రస్థాయి పర్యటన శిక్షణ పొంది ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు సంపాదించి స్థిరప



డుతున్నారు. రోజు రోజుల్లో ఎక్కువ మెరుగుపడుతున్నాయి ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో ప్రస్తుతం కొనసాగుతున్నాయి విద్యార్థులు వారి నైపుణ్యాన్ని బట్టి ఆయా పురుషుల్లో చేరి భవిష్యత్తులో స్థిరపడుతున్నారు. ఈకార్యక్రమంలో బి లలిత,లోడంగి సైదులు, చైతన్య,డాక్టర్ ఒగ్గు సతీష్, జి సతీష్, సోలార్ నిర్వాహకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సేన షాద్ నగర్ పట్టణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను
- బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేస్తాం
- గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీ సేన బలోపేతానికి పాటుపడతాం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

**30/12/2025**

జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కార్యాలయంలో షాద్ నగర్ పట్టణ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్నగర్ పట్టణ అధ్యక్షురాలిగా శ్రీమతి కే. సరస్వతి, కార్యదర్శిగా శ్రీమతి పద్మ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అదేవిధంగా షాద్నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా ప్యాట జయ శ్రీకాంత్ గారిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ వర్గాల హక్కుల సాధన, సంక్షేమం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామకాలు జరిగాయని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బీసీ వర్గాలను చైతన్య పరుస్తూ వారికి రాజకీయంగా,ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదిగేలా తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీ సేనను మరింత బలోపేతం చేసి, హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేపడతామని తెలిపారు. బీసీలకు సంబంధించిన సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, సంక్షేమ పథకాలు



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ..విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. సామాజిక సమానత్వం,న్యాయం లక్ష్యంగా బీసీ సేన నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పోరాడుతుందని, ప్రతి కార్యకర్త ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు సోప్ప ప్రకాష్, షాద్ నగర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పాలాది శ్రీనివాస్, కొందుర్గు మండల అధ్యక్షురాలు అనిత గౌడ్, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, చౌదర్‌గూడా మండల ఉపాధ్యక్షులు అమృతం దామోదర్, విలేజ్ అధ్యక్షులు పుర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగిఉండాలి

- “నరసింహపురం గ్రామసర్పంచ్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**డిసెంబర్ 30**

మునగాల:మండలపరిధిలోని నరసింహాపురం గ్రామంలో ఉన్న స్వయంభు శ్రీ కోదండరామస్వామిదేవాలయం లో, ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు, ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటలకే. పోటెత్తారు. అదేవిధంగా. ధనుర్మాసం సందర్భంగా. ఆలయంలో వేంచేసి ఉన్న స్వయంభు శ్రీ గోదాదేవి.శ్రీకృష్ణ ల సంక్రాంతికి. జరిగే.శాశ్వత కళ్యాణానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ 10116 రూపాయలు. ఆలయప్రధాన అర్చకులు శ్రీ ముడుంబై శేషాచార్యులు కు.అందచేశారు ఈ సందర్భంగా డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ .ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన తో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని గ్రామంలో ధనుర్మాసంలో 30 రోజులు తెల్లవారుజామున స్వామివారికి. ఐదు గంటలకే నైవేద్య కార్యక్రమం ప్రతిరోజు మూడు ప్రసాదాలను అందించడం ఒక ప్రత్యేకత అని.గత 14 సంవత్సరాలుగా దేవాలయం ప్రధాన అర్చకులు. సంక్రాంతికి. శ్రీ గోదాదేవి శ్రీకృష్ణుల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా జరపడం విశేషమని. అలాగే మిగిలిన వారికి కూడా ఆ కళ్యాణంలో భాగస్వామ్యం కల్పించాలని. శాశ్వత కళ్యాణదాతలుగా. ఇప్పటికే సుమారుగా 80 జంటలకు. అవకాశం ఇచ్చారని. అలాగే భక్తులు శాశ్వత కళ్యాణ దాతలుగా ముందుకు వచ్చేవారు ఆలయ ప్రధాన అర్చకులు వారిని సంప్రదించాలని. కోరారు. ఈ సందర్భంగా దేవాలయం ప్రధాన అర్చకులు. శేషాచార్యుల పుట్టినరోజు సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ.శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు .. దేవాలయం అభివృద్ధి కోసం. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు లేకున్నా .. ఎలాంటి ఆదాయ వనరులు. లేకున్నా .. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన. దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని.ఈపురాతన దేవాలయానికి పూర్వ వైభవం తేవాలని తన శక్తి వంచన లేకుండా. గడచిన 38 సంవత్సరాలుగా తను చేస్తున్న కృషిని సత్యనారాయణ ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి పురాతన దేవాలయాలకు. నిధులు కేటాయించి. అభివృద్ధికి సహకరించాలని కోరారు, ఈసందర్భంగాఆలయానికి విచ్చేసిన భక్తులకు. ఆలయ ప్రధాన అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో. పెద్ద ఎత్తున మహిళా భక్తులతోపాటు. గ్రామంలో ఉన్న యువకులు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి భక్తులువిచ్చేశారు.





# శ్రీ వేదాంత భజన మందిరంలో వైకుంఠ ఏకాదశి పూజలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత బజన మందిరంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ముఖముగా శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు ప్రత్యేకంగా అభిషేకము అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నాయకులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గండురీ రమేష్, శ్రీ వేదాంత భజన మందిరం అధ్యక్ష కార్యదర్శు లు రాచర్ల వెంకటేశ్వరరావు, నకరీకంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్ మందిరం అర్చకులు ధరూరీ సింగరాచార్యులు,రాఘవ చార్యులు, శ్రీ వాసవి సేవాసమితి సహాయ కార్యదర్శులు వాస చంద్రశేఖర్, సోమా సుమన్ తదితరులు ఉన్నారు.



# వేములవాడ లో ముక్కోటి ఏకాదశి వేడుకలు

- భీమేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను పెద్ద సేవ పై మూడు సార్లు దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేయించిన అర్చకులు..
- దర్శించుకుని పూజలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్
- పల్లకి సేవలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముక్కోటి ఏకాదశి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్న సందర్భంగా ఆలయంలో ఏకాంతంగా పూజలు నిర్వహించారు భీమేశ్వర ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ తరపున భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించడం జరిగింది స్వామి వారి దర్శనం చేసుకోవడం ఆనంద దాయకం శుభసూచికం స్వామి వారి పల్లికి సేవలో పాల్గొనడం జరిగింది స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మరింత ముందుకు పోవడం అని తెలిపారు ఇచట ఆలయ ఈఓ రమాదేవి ఏఎస్పీ రుత్విక్ సాయి పట్టణ పోలీసు అధికారులు ఆలయ అధికారులు సిబ్బంది సిఆర్‌ఎస్పి పోలీసులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









## నగరంలో ఫుట్ పాత్ లపై చలిలో నిద్రిస్తున్న అభాగ్యులకి బ్లాంకెట్ల పంపిణీ, అన్నదానం

- రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శేరిలింగంపల్లి అమ్మ అను ఫౌండేషన్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ లో ని యువత ముందుకు వచ్చి అమ్మ అను ఫౌండేషన్ (ఏ ఏ ఎఫ్ ) అనే ఫౌండేషన్ పెట్టి కొన్ని వందలాది పిల్లలలకి సమయం కీ అన్నం దొరకని పేద వాళ్లకి ఏ ఏ ఎఫ్ ఫౌండేషన్ ద్వారా ముందుకొచ్చి వాళ్లకు తోచి నంత సహాయం చేస్తున్నారు. దాదాపుగా రెండు ఏళ్ల నుండి 219 వారాలు అన్నదాన కార్యక్రమం లను విజయవంతంగా నిర్వహించారు . అమ్మ అను ఫౌండేషన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫుట్ పాత్ మీద పడుకునే వాళ్లకి బ్లాంకెట్స్, ఫుడ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అమ్మ అను ఫౌండేషన్ యువత చేస్తున్న కార్యక్రమంలను స్ఫూర్తి గా తీసుకొని యువత ముందుకొచ్చి సామాజిక బాధ్యత గా అవసరత ఉన్న నిస్సహాయ స్థితిలో ఉన్న వాళ్లకు తోచిన విధంగా సాయం చేసి, అన్నదానం మహాదానం లాంటి సేవలు అందించాలని వారు తెలిపారు.



## కె సి ఆర్ ను కలిసిన పిడిఎస్ఎల్ యూకే అధినేత పుప్పాల క్రాంతి కుమార్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని పిడిఎస్ఎల్ యూకే అధినేత పుప్పాల క్రాంతి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని దేశ విదేశాల్లో మరింత పెంచుతూ, ముఖ్యంగా యూకేలో తెలంగాణ వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పిడిఎస్ఎల్ యూకే సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. రాష్ట్రంలోని ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినందుకు పుప్పాల క్రాంతి కుమార్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా తెలంగాణ యువత అభివృద్ధి, రాష్ట్ర ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పిడిఎస్ఎల్ యూకే సంస్థ సేవలు కొనసాగించాలని కేసీఆర్ ఆకాంక్షించారు.



## హుజూర్నగర్ వి.వి.ఎం. హై స్కూల్ నందు జరిగిన సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న శ్రీ సాయిగాయత్రి విద్యాలయ విద్యార్థులు

- విద్యార్థుల నుండి సృజనాత్మకతనువేలకితీయడమే శ్రీ సాయి గాయత్రివిద్యాలయ ముఖ్యఉద్దేశం - పాఠశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: డిసెంబర్ 30**

మునగాల: స్థానిక మండల కేంద్రంలోని శ్రీ సాయి గాయత్రి విద్యాలయం స్కూల్ విద్యార్థులతో, హుజూర్ నగర్ లోని వివిఎం హైస్కూల్ లో జరిగిన సైన్స్ ఫెయిర్ లో పాల్గొని విద్యార్థులు అద్భుతమైన ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది ఈ సందర్భంగా సాయి గాయత్రి విద్యాలయ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ, పిల్లల్లో ప్రతిభను వెలికి తీయడమే మా పాఠశాల యొక్కముఖ్య ఉద్దేశమని,పిల్లలను ప్రతి పాల్గొనే విధంగా విద్యార్థులను తయారు చేసి వారిలో ఉన్నటువంటి సృజనాత్మకతను బయటకు తీయడమే కాకుండా పిల్లల జ్ఞాపక శక్తిని మరింతగా పెంపొందించడానికి దోహదపడతాయని వారు ఈసందర్భంగాఅన్నారు, ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయురాలు ఎస్ వాణి, పి రమాదేవి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.





# మాజీ మంత్రి హరీష్ రావు ని కలిసిన టు బి హెచ్ కె జెఎసి

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

తెలంగాణ టు బిహెచ్కె డిగ్నిటీ హౌసింగ్ కాలనీలో నివసిస్తున్న లబ్ధిదారుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాజీ మంత్రి, భారతీయ రాష్ట్ర సమితి నాయకుడు తన్నీరి హరీష్ రావు మీ కలిసి, కాలనీలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు. కాలనీలో కొనసాగుతున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ భారం, బ్లాకుల టెర్రస్ పారాపెట్ గోడల మరమ్మత్తు, డీజీ సెట్ల ఏర్పాటు, లిఫ్ట్ సంబంధించిన మైంటైనెన్స్ తదితర తీవ్ర సమస్యలను జేఏసీ సభ్యులు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీష్ రావు సానుకూలంగా స్పందించి, ఈ సమస్యల పరిష్కారం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడతానని భరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ టు బిహెచ్కె జెఎసి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# తెలంగాణ డబుల్ బెడ్రూమ్ కాలనీ నివాసుల సమస్యలపై హరీష్ రావు సానుకూల స్పందన

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

**డిసెంబర్ 30:**

తెలంగాణ డబుల్ బెడ్రూమ్ గౌరవావాస గృహ కాలనీలో నివసిస్తున్న లబ్ధిదారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కాలనీ సంయుక్త చర్యా సమితి (సంచస) సభ్యులు మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి (భారాస) సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావును కలిశారు. ఈ భేటీలో కాలనీలో కొనసాగుతున్న అనేక ఇబ్బందులను సభ్యులు వివరంగా తెలియజేశారు. కాలనీలో మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్ (ఎస్టీపీ) నిర్వహణ భారం నివాసులపై పడుతుండటం, బ్లాకుల టెర్రస్‌లోని రక్షణ గోడలు (పారాపెట్ వాల్స్) దెబ్బతిని మరమ్మత్తు అవసరం ఉండటం, అత్యవసర సమయాల్లో విద్యుత్ సరఫరా కోసం డీజిల్ జనరేటర్ సెట్లు ఏర్పాటు చేయకపోవడం వంటి తీవ్రమైన సమస్యలను సంచస సభ్యులు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల వల్ల కాలనీ నివాసులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యలను ఆలకించిన హరీష్ రావు సానుకూలంగా స్పందించారు. "మీ సమస్యలు నాకు తెలుసు. ఈ సమస్యల పరిష్కారం కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను. అవసరమైన చర్యలు తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరలోనే పరిష్కారం కోసం కృషి చేస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు. గతంలోనూ ఇలాంటి ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్న వ్యక్తిగా హరీష్ రావు పేరు ఉండటంతో నివాసులు ఆశాకిరణం పొందారు. ఈ భేటీలో పాల్గొన్న సంచస సభ్యులు మరియు కాలనీ నివాసులు హరీష్ రావు స్పందనకు ధన్యవాదాలు తెలిపారు. "మా సమస్యలను అర్థం చేసుకుని సహాయం చేస్తానని హామీ ఇవ్వడం మాకు చాలా ధైర్యాన్నిచ్చింది. ఈ భేటీతో మా సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయనే నమ్మకం కలిగింది" అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహకారం

## - కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం సర్కిల్ పరిధి హెచ్ ఏ ఎల్ కాలనీ లోని శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసిం హ స్వామి దేవస్థానం లో గిరి ప్రదక్షిణ కు దారి, దేవాలయ గుట్ట మీదకి మెట్ల దారి, మరియు కళ్యాణ మండపానికి ఛానల్ గేట్లను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ప్రారంభించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఈ దేవాలయం అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, లక్ష్మీ నరసింహ స్వామి కృప ఎల్లప్పుడూ ప్రజలందరి పైన ఉండాలని, లక్ష్మీ నరసింహ స్వామి దయవల్ల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేకేఎమ్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ గారు, ఆలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేన గుప్తా , ఉపాధ్యక్షులు ఎన్ శ్రీరాములు , ఆర్ యాదగిరి ప్రధాన కార్యదర్శి , ఈ సురేష్ కోశాధికారి, నరసింహారెడ్డి కార్యదర్శి, మరియు శంకర్ రెడ్డి , ఇంద్రసేనారెడ్డి గారు, రవీందర్ గౌడ్ గారు, టీవీ శ్రీను , భాస్కర్ రెడ్డి , మోహన్ రెడ్డి , సిహెచ్ బుచ్చి రెడ్డి , అంజి యాదవ్ , గోవర్ధన్ రెడ్డి , ఐ యాం సాగర్ , మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు , కూన రాఘవేంద్ర గౌడ్ , చౌడ శ్రీనివాస్ , నాగిళ్ల శ్రీనివాస్ , ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి , గౌడ్ శెట్టి శివ ఈశ్వరరావు , షాకీర్, వెంకట్, నర్సింగరావు, మురళి, ప్రభాకర్ రెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ గోదా రంగనాథ స్వామి దేవాలయం వైకుంఠ ద్వార దర్శనం

**షాద్ నగర్ నీలగిరి వార్త ప్రతినిధి30/12/2025**

రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండ ల్ మొగిలిగిద్ద గ్రామంలో అతి పురాతనమైన శ్రీ గోదా రంగనాథ స్వామి దేవాలయం ఫరూక్నగర్ మండల లో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, మండల మాజీ అధ్యక్షులు అనుమారి మురళీధర్, సామాజిక కార్యకర్త నీల రవీందర్, యోగ గురువు గవ్వయ్య సార్ తదితరులు పాల్గొని వైకుంఠ ద్వార దర్శనం గోదా రంగనాథ స్వామి దేవాలయంలో దర్శన భాగ్యం ఎంతో ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగిందని అన్నారు.



# నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా అయ్యేలా చర్యలు తీసుకోండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జగద్గిరిగుట్ట పరిధిలో ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటు చెయ్యాలని నిఘా, భద్రత పెంచాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో సీఐ వెంకటేష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు సీఐ గారికి బెల్ట్ షాప్ లు ఈ రెండు రోజులు ఎట్టి పరిస్థితులో నడవకుండా కఠినమైన ఆదేశాలు జారిచేయ్యాలని, అదే విధంగా స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ లాస్ట్ బస్టాప్, స్మశాన వాటిక, ఈ సేవ సెంటర్, హెచ్ఎంటి స్మశాన వాటిక, రింగ్ బస్తి చౌరస్తా, ప్రభుత్వ పాఠశాలల దగ్గర, దేవాలయం మెట్ల దగ్గర, హెచ్ఎంటి ఖాళీ స్థలంలో, రాజీవ్ గృహకల్ప కాని స్థలాల్లో, బెల్ట్ షాపులు, గుట్ట చౌరస్తా తదితర ప్రాంతంలో నిత్యం గస్తీ ఉండేలా ఏర్పాటు చేయాలని కోరారు. గత సంవత్సరం కూడా ప్రశాంతంగా జరిగిందని ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అవసరమైతే పత్రిక ప్రకటనను విడుదల చేయాలని కోరడం జరిగింది.సీఐ స్పందిస్తూ శాంతి భద్రత ల రక్షణ కోసం తమ వంతుగా పనిచేస్తామని చెప్పి,ఆయా బస్తిల మరియు బెల్ట్ షాప్ ల వివరాలను రాసుకొని ఎలాంటి గొడవలు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు,రాములు , కోశాధికారి సదానంద్, జర్నలిస్టు రామ స్వామి, సిపిఐ నాయకులు సాయిలు, కే వెంకటేష్, శ్రీనివాస్ చారి, రాధాకృష్ణ, శ్రీనివాస్ యాదవ్, కుమారస్వామి, వంశీ తదితరులు పాల్గొన్నారు.




# కుత్బుల్లాపూర్ లో ఘనంగావైకుంఠ ఏకాదశి పూజలు

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజల్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 280వ డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం మరియు గోవింద రాజా స్వామి ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు, ఈరోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గణేష్, ధర్మకర్తలు వేణు గౌడ్, బుచ్చిరెడ్డి, రవీందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిల్లి ఆంజనేయులు, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కళ్యాణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గోగికర్ కరణ్, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

**జీడిమెట్ల డివిజన్ పరిధిలో.....**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి.. గోదావరి హోమ్స్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాధవ రెడ్డి గారు,నాగేష్ రెడ్డి,మురళి, సతీష్,సంజీవ్ రెడ్డి,సతీష్ చక్రవర్తి, పాపయ్య, వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు,శ్రీను ముదిరాజ్,సందీప్ గౌడ్,నాగదీప్ గౌడ్,శ్రవణ్,ప్రణయ్,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.




# హఫీజ్ పేట్ ఉషోదయ ఎంక్లేవ్ ఫేజ్ 2 లో బాలింగ్ గౌతమ్ గౌడ్ పర్యటన

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హఫీజ్ పేట్ డివిజన్ ఉషోదయ ఎంక్లేవ్ ఫేస్ 2 అసోసియేషన్ ప్రతినిధుల తో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన కాలనీ వాసులతో రోడ్ల, పరిమితులు, యు జి డి పైప్ లైన్, మరియు పార్క్ లోని సమస్యలను స్వయంగా అడిగి, తెలుసుకున్నారు, ఈ సమస్యలను వెంటనే సంబంధిత, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు అసోసియేషన్ మెంబర్స్ పాల్గొనడం జరిగింది.




# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు

## - కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారు బొకేలు, పుష్ప గుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రజలు బొకేలు, శాలు వాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, దుప్పట్లు ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పేద విద్యార్థులకు ఉపయోగ పడతాయని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పేద పిల్లలకు విద్యా సామాగ్రి ఇవ్వడం ద్వారా పిల్లల చదువుకు ఉపయోగ పడుతాయని, చలి కాలం దుప్పట్లు అందిచడం వలన వారి ఆరోగ్యపరంగా ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు.

# రైతుల సంక్షేమమే మా ధ్యేయం: వికారాబాద్ ఏఎంసి చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

"రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం.. వారి సమస్యల పరిష్కారమే మా మొదటి ప్రాధాన్యత" అని వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన మొదటి పాలకవర్గ సమావేశం నిర్వహించారు.



**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు కీలక అంశాలను వెల్లడించారు:**

- అభివృద్ధి పనులు: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ గారి సహకారంతో వికారాబాద్ రైతు బజారును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.

**రైతు కార్డుల జారీ:**

కూరగాయలు విక్రయించే రైతులకు మరియు వ్యాపారస్తులకు ప్రత్యేకంగా 'ఐడి కార్డులను' అందజేస్తామని దీనివల్ల నిజమైన రైతులకు మార్కెట్‌లో సరైన గుర్తింపు, సౌకర్యాలు లభిస్తాయని పేర్కొన్నారు.

**సమస్యల పరిష్కారం:**

పాలక మండలి వైస్ చైర్మన్, డైరెక్టర్ల సూచనల మేరకు రైతుల సమస్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం రైతు బజారును సందర్శించి, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, కమిటీ డైరెక్టర్లు , మార్కెట్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ ను సన్మానించిన బ్లియాస్ ( బి ఎం ఎస్) నాయకులు

- దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్లో రెండవ సారి
- ఎం డి ఆర్ టి చేసిన
- మంచి కంటి జగన్మోహన్ కు సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

వృత్తిని దైవంగా అంకితభావంతో అహర్నిశలు ఎల్ఐసి కోసం పనిచేస్తూ అంచలంచలుగా సాధారణమైనటువంటి విజయాలను సొంతం చేసుకున్న ఎల్ఐసి ఏజెంట్ మంచికంటి జగన్మోహన్ ను దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ బ్లియాస్ ( బి ఎం ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో బ్లియాస్ ( బి ఎం ఎస్) ప్రెసిడెంట్ ఇమ్మడి భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించి శ్రీవెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బ్రాంచ్ మేనేజర్ బ్లియాస్ (బి.ఎం.ఎస్) నాయకులతో కలిసి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్లియాస్ ( బి ఎం ఎస్) ప్రెసిడెంట్ ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో రెండవ సారి ఎం డి ఆర్ టి చేసిన జగన్మోహన్ కు వైకుంఠ ఏకాదశి రోజు ఘన సన్మానం జరగడం ఎంతో శుభ పరిణామమని తెలిపారు.మంచి కంటి జగన్మోహన్ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో 1997లో సాధారణ ఏజెంట్గా కొనసాగుతూ 14 సంవత్సరాలుగా చైర్మన్ క్లబ్ మెంబర్గా గత సంవత్సరానికి గాను గెలాక్సీ క్లబ్ కి గుర్తింపు వచ్చిందని ఎలాంటి డెవలప్మెంట్ ఆఫీసర్ లేకుండా దేవరకొండ బ్రాంచ్ లో ఐదు సార్లు ఎం డి టి ఆర్ టి చేసిన ఫుల్



టైం ఏజెంటు మంచి కంటి జగన్మోహన్ అని తెలిపారు. భవిష్యత్తులో దేవరకొండ బ్రాంచ్ లో సి ఓ టి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్, బిఎంఎస్ ప్రెసిడెంట్ ఇమ్మడి భద్రయ్య ,మద్దెల వెంకటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ కాయితి బుచ్చిరెడ్డి, డివిజన్ ఈసీ మెంబర్ చిత్తనూరి రంగయ్య, ఆర్గనైజర్ కోడిదాల దశరథం, బ్రాంచ్ సలహాదారుడు బెజవాడ శేఖర్, ఈసీ మెంబర్స్ రామావత్ శారద , ఎస్ నిరంజన్, ఈ జైపాల్, సిహెచ్ రవి, జాన్ , ముధం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారము దర్శనం

**దేవరకొండ నీలగిరి వార్త**

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటల 30 నిమిషాల నుండి భక్తులు వైకుంఠ ద్వారం దర్శనాన్ని చేసుకున్నారు. ఉదయం నుండి భక్తులు పెద్ద ఎత్తున దేవాలయానికి చేరుకొని వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారము దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. అశేష మహిళా భక్తజనం హాజరుకాగా దేవాలయం కిటకిటలాడిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఉత్తర ద్వారము నుండి స్వామివారిని దర్శించుకొనగా భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 18 వ తేదిన ఖమ్మం లో జరిగే సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలి

- ప్రజల పక్షాన పోరాటాలు చేసేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే
- అధికారం లేనప్పటికీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నాము.- స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు లు అతివాదులుగా బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించారు
- సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జనవరి 18వ తేదీన ఖమ్మంలో సిపిఐ పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ బిల్డింగ్ లో మంగళవారం ఉస్తెల నారాయణ రెడ్డి, బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుల ఆహ్వానితుల సమావేశం, సూర్యాపేట జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డ్ మెంబర్ల అభినందన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 లో కాన్పూర్ లో స్థాపించారని స్వాతంత్ర ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలక పాత్ర పోషించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గాంధీజీ నాయకత్వంలో మితవాదులు పనిచేస్తుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అతివాదులు దేశ స్వాతంత్రం కోసం పోరాటాలు చేశారని, ఎందరో దేశభక్తులు ఎర్రజెండాను ఎత్తుకొని దేశం కోసం అమరులయ్యారని ఆయన అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కమ్యూనిస్టుల ప్రభావంతో నెహ్రూ, ఇందిరాగాంధీల పాలనలో బ్యాంకుల జాతీయకరణ, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు, భూ సంస్కరణలు వంటి అనేక నిర్ణయాలను భారతదేశంలో అమలు చేయడానికి కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా కృషి చేసిందని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలని నష్టాల పేరుతో మూసి వేస్తుందని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే విధంగా ప్రయత్నాలు చేస్తూ





కేంద్రం 60% రాష్ట్రాలు 40 % నిదులు ఖర్చు చేయాలని కొత్తగా ఆదేశాలు జారీ చేయడం వలన పథకము నీరుగారి పోతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరుని తొలగించి జీరాంజీ పేరు ప్రవేశ పెట్టడం దురదృష్టకరమని అన్నారు. బీహార్ లో ఎన్నికల సమయంలో ఎస్ ఐ ఆర్ పేరుతో అరవై లక్షల ఓట్లను తొలగించి బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిందని అన్నారు.తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో కూడ పెద్దసంఖ్యలో ఓటర్లను తొలగించడానికి బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు. అటవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. అనేక పార్టీలు ఈ వందేళ్ళ కాలంలో కనుమరుగైపోయాయని కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం అధికారంలో లేనప్పటికీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన స్థానాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటుందని తెలియజేశారు. ఇటీవల సూర్యాపేట జిల్లాలో గెలుపొందిన 6గురు సర్పంచులు, ఇద్దరు ఉపసర్పంచ్లు, 40 మంది వార్డు మెంబర్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్ ,జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, ఎల్లావుల రాములు, ఉస్తేల సృజన, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, ఎల్లంల యాదగిరి, బద్దం కృష్ణారెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, దేవర మల్లేశ్వరి, సాయి బెల్లి, ఎస్ కె లత్తు, రామ్ రెడ్డి, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, బొమ్మగాని శ్రీనివాస్, అనంతుల మల్లేశ్వరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 31 దృష్ట ఎక్సైజ్ శాఖ తనిఖీలు

- చందంపేట మండలంలోని కృష్ణపట్టి ప్రాంతంలో నాటు సారా తయారీ భారీ తనిఖీలు
- 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**దేవరకొండ నీలగిరి వార్త**

నల్గొండ జిల్లాలోని దేవరకొండ స్టేషన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం నూతన సంవత్సరం మరియు డిసెంబర్ 31 దృష్టిలో ఉంచుకొని అంతర్ రాష్ట్ర సరిహద్దులలో కృష్ణపట్టి ప్రాంతం లో , ఆంధ్రప్రదేశ్ ఎన్ఫోర్స్మెంట్ టీం, టాస్క్ఫోర్స్ టీం, నరసరావుపేట టీం మాచర్ల స్టేషన్ టీం లతో నల్గొండ జిల్లాలో దేవరకొండ స్టేషన్ టీం, టాస్క్ఫోర్స్ టీం, ఎన్ఫోర్స్మెంట్ టీం అన్ని బృందాలు కలిసి చందంపేట మండలంలోని కృష్ణపట్టే ప్రాంతంలో నాటు సారాయి బెల్లం అమ్మకాలపై విస్తృత తనిఖీలు చేసినారు ఇట్టి దాడుల్లో 200 లీటర్ల బల్లెం పానకం ధ్వంసం చేయడం జరిగింది నాటు సారాయిపై బెల్లం రవాణా అమ్మకాలపై నిరంతరం నిఘా ఉంటుందని ఈ టీములన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉంటాయని తెలిపారు ఎట్టి పరిస్థితుల్లో కూడా నాటు సారాయి తయారీ, నల్ల బెల్లం రవాణా మరియు అమ్మకాలపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు . ఏదైనా సమాచారం ఉంటే సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపగలరని తెలిపారు.



# దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్లో ఎం డి ఆర్ టి చేసిన మంచికంటి జగన్మోహన్ కు సన్మానం సన్మానించిన

**దేవరకొండ నీలగిరి వార్త**

వృత్తిని దైవంగా అంకితభావంతో అహర్నిశలు ఎల్ఐసి కోసం పనిచేస్తూ అంచలంచలుగా సాధారణమైనటువంటి విజయాలను సొంతం చేసుకున్న ఎల్ఐసి ఏజెంట్ మంచికంటి జగన్మోహన్ ను దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ బి ఎం ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో బి ఎం ఎస్ ప్రెసిడెంట్ ఇమ్మడి భద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించి శ్రీవెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని బ్రాంచ్ మేనేజర్ బి.ఎం.ఎస్ నాయకులతో కలిసి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో రెండవసారి ఎం డి ఆర్ టి చేసిన జగన్మోహన్ కు వైకుంఠ ఏకాదశి రోజు ఘన సన్మానం జరగడం ఎంతో శుభ పరిణామమని తెలిపారు.మంచి కంటి జగన్మోహన్ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో 1997లో సాధారణ ఏజెంట్గా కొనసాగుతూ 14 సంవత్సరాలుగా చైర్మన్ క్లబ్ మెంబర్గా గత సంవత్సరానికి గాను గెలాక్సీ క్లబ్ కి గుర్తింపు వచ్చిందని ఎలాంటి డెవలప్మెంట్ ఆఫీసర్ లేకుండా దేవరకొండ బ్రాంచ్ లో ఐదు సార్లు ఎం డి టి ఆర్ టి చేసిన ఫుల్ టైం ఏజెంటు మంచి కంటి జగన్మోహన్ అని తెలిపారు. భవిష్యత్తులో దేవరకొండ బ్రాంచ్ లో సి ఓ టి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రాము చౌహన్, బిఎంఎస్ ప్రెసిడెంట్ ఇమ్మడి భద్రయ్య ,మద్దెల



వెంకటయ్య, డివిజన్ ప్రెసిడెంట్ కాయితి బుచ్చిరెడ్డి, డివిజన్ ఈసీ మెంబర్ చిత్తనూరి రంగయ్య, ఆర్గనైజర్ కోడిదాల దశరథం, బ్రాంచ్ సలహాదారుడు బెజవాడ శేఖర్, ఈసీ మెంబర్స్ రామావత్ శారద , ఎస్ నిరంజన్, ఈ జైపాల్, సిహెచ్ రవి, జాన్ , ముధం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ డిపో మేనేజర్ గా విజయకుమారి

**దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ డిపోను జిల్లాలోనే నెంబర్ వన్ డిపోగా తీర్చిదిద్దడానికి డిపో ఉద్యోగులతో సమిష్టి కృషి చేస్తానని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన దేవరకొండ డిపో మేనేజర్ విజయ కుమారి అన్నారు.దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ గా విజయకుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రమేష్ బాబు బదిలీ పై బండ్లగూడ కు వెళ్లారు. ఆయన స్థానం లో దిల్సుఖ్నగర్ డిపో లో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్న విజయకుమారి పదోన్నతి పై దేవరకొండ డిపో మేనేజర్ గా వచ్చారు. డిపో అధికారులు, సిబ్బంది ఆమెకి స్వాగతం పలికారు.

# చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి

- మాదిగ మహిళాసంఘం మునగాల మండల ఇన్చార్జి వెంపటి ప్రమీల మాదిగ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 30**

మునగాల:మునగాలమండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాదిగ మహిళా సంఘం మండలఇంచార్జ్ వెంపటి ప్రమీల, షేక్ లతీబీ, రాణి గార్లు దీక్షను సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం మాదిగ మహి ళాసంఘ నాయకురాలు వెంపటి ప్రమీల మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పిఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు మాదిగ మహిళా కమిటీ తరుపున సంపూర్ణ మద్దతు వుంటుంది కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో ప్రధాన కారకుడు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డినే అన్నారు.అయితే ప్రధాన కారకుడుగా ఉన్న చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా కేవలం కోదాడ రూరల్ సిఐ ప్రతాపలింగం గారిని సస్పెండ్ చేయడం దారుణమైన చర్యను అన్నారు.కుల వివక్షతను పోలీసు ఉన్నతాధికారులు పాటిస్తున్నారని అన్నారు.చిలుకూరు ఎస్సై రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే సస్పెండ్ చేయడం లేదు అని అన్నారు. తక్షణమే ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ




డిమాండ్లను నెరవేరేంతవరకు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్టఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, ఎం.ఎస్.పి.రాష్ట్ర నాయకులు యాత్ర వీరాస్వామి మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, విహెచ్పిఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు నూకపంగు గురువయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మాజీ మండల నాయకులు ఎల్ శ్రీను, లింగరాజు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మీలా రవిశంకర్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏఐసిసి నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ని మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో సుధాకర్ పివిసి అధినేత మీలా సత్యనారాయణ మనవడు యువ పారిశ్రామికవేత్త మీలా రవిశంకర్ మర్యాద పూర్వకము గా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్, డైరీ అందజేశారు. వీరి వెంట సుధా బ్యాంకు వైస్ ఛైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ ఉన్నారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అంగరంగ వైభవంగా నిర్వహించారు..భక్తులు అధిక సంఖ్య లో పాలుగోన్నారు..ఈ కార్యక్రమంలో పూజారి మధు ఈవో దేవాలయ కమిటీ చైర్మన్ కనుమర్లపూడి రమేష్, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ 9వ వార్డు మెంబర్, రామకృష్ణ,సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో శ్రీవారి శోభాయాత్ర లో పాల్గొన్న దేవాలయ చైర్మన్ కనమర్లపూడి రమేష్,

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో జరిగిన వైకుంఠ ఏకాదశి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పల్లకిలో అలంకరించి మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా వైభవంగా ఊరేగించారు. ఈ శోభాయాత్రలో భక్తులు పాల్గొని నీరాజనాలు సమర్పించారు... ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్, దేవాలయ అర్చకులు మధు సూదన్ చార్యులు,దేవాలయ చైర్మన్ కనమరల్లపూడి రమేష్, వంగివేటి నాగేశ్వరరావు, మొరం మల్లయ్య, సత్యం మేస్త్రి, కైలాసపు వెంకటేశ్వర్లు,కనుమర్లపూడి బద్రి,శ్రీధర్,మైస శంకర్,చెరుకు రంగయ్య, ఇంటిపేరు రాంబాబు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ రంగనాయకుల గోదాదేవి దేవాలయ అభివృద్ధికి సహకార అందించిన

**- కొండ సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డివిజన్లోని ఉర్సుగుట్టపై ఉన్న శ్రీ రంగనాయక గోదాదేవి దేవాలయం అభివృద్ధికి దేవాదాయ ధర్మాదాయ శాఖ అటవీ పర్యావరణ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు 50 లక్షల నిధులు మంజూరు చేసినారని అలాగే దేవాలయం ప్రాంగణంలో విద్యుత్ బల్బులు ఏర్పాటుకు వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి 25 లక్షల నిధులు మంజూరు చేసినారని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు త్వరలో దేవాలయ అభివృద్ధి పనులు విద్యుత్ దీపంల ఏర్పాట్లు జరుగుతాయని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ముక్కోటి ఏకాదశి మహా పర్వదినమున కార్పొరేటర్ మరుపల్ల రవి ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేసినారు వేలాది మంది భక్తులు ఉత్తరం ద్వారమునుండి ప్రవేశించి స్వామివారిని దర్శించుకొని పండ్లు పూలు నైవేద్యం సమర్పించి మొక్కుకున్నారు అయ్యగార్లు వరియోగుల హరిప్రసాద్ వరియోగుల లక్ష్మీప్రసాద్ లు మంత్రోచ్చరణ గావించి పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో చైర్మన్ బత్తిని నవీన్ ధర్మకర్త వంగరి సురేష్ అభివృద్ధి కమిటీ సభ్యులు తౌటు జ్యనదేవ్ గట్ల నరేందర్ అడ్డగట్ల జ్ఞానేశ్వర్ మరుపల్ల గౌతం లు ఉన్నారు.



# మంత్రి పొన్నంకు, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు

**- ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్**

**నీలగిరి వార్త వలిగొండ మండలం**

**డిసెంబర్ 30**



అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మొదటి రోజు తెలంగాణ ఉద్యమకారుల అంశాన్ని లేవనెత్తిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, బిజెపి శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి ఉద్యమకారుల ఫోరం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమ కారులకు ఇంటి స్థలం తో పాటు 25 వేల పింఛన్ ను గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగ మేళా ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం ఉద్యోగ మేళాను మంగళవారం కళాశాల ఎంబీఏ విభాగంలో నిర్వహించారు. ఈ ఉద్యోగ మేళాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య సుంకరి జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఉద్యోగ మేళాలో కే-12 టెక్నోవిజన్, అనుదీప్ ఫౌండేషన్ సంస్థలు పాల్గొని పేరెంట్ రిలేషన్ ఆఫీసర్ తదితర ఉద్యోగాల కోసం ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళా మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు కొనసాగుతుందని, అర్హత కలిగిన డిగ్రీ, పీజీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉద్యోగ కల్పన సహాయ కేంద్రం సంచాలకులు డాక్టర్ జితేందర్, సంబంధిత సంస్థల అధికారులు, అధ్యాపకులు డాక్టర్ గిరిప్రసాద్ డాక్టర్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# 29వ డివిజన్ మొంతా తుఫాన్ వరద బాధితుల పడిగాపులు

**- ప్రభుత్వం నుంచి సాయం అందిన అందజేయడంలో నాయకులు అధికారులు అలసత్వం**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని 29వ డివిజన్ రామన్నపేట ప్రాంతంలో గత మొంతా తుఫాన్ కారణంగా డివిజన్లోని పలు కాలనీలలోని ఇండ్లు నీట మునిగి నిత్యవసర వస్తువులు తోపాటు ఇంట్లో ఫర్నిచర్ మునిగి కాలనీవాసులకు తీవ్ర నష్టం జరిగింది. ఆ సందర్భంగా ఈ కాలనీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో పరిశీలించి కాలనీ వాసులకు బియ్యం రేషన్ షాపులో 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వరద బాధితులకు బియ్యము 15 రోజుల కింద ఆయా కాలనీల రేషన్ షాపులకు వచ్చాయి కానీ వాటిని ఇంతవరకు బాధితులకు అందజేయకుండా తాస్సారం చేస్తూ ఎమ్మెల్యే వస్తేనే ఇస్తామని అధికారులు చెబుతున్నారు. వర్షాల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారికి ప్రభుత్వ సాయం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కలిగజేసుకొని వరద బాధితులకు సాయం అందించాలని కోరుతూ వరంగల్ తాసిల్దార్ కి 29వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్, రాచర్ల రాము, తాళ్లపల్లి రమేష్, పూజారి కుమారస్వామి, గట్టు చందు, పూజారి సారంగం, భరతపు సంజీవ్ లు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు.



# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంతవంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోనేందుకు పలుసూచనలు చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రకటన విడుదల చేసారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహిం చుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, క్రైమ్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మ రంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని. ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే సంస్కృతిక కార్యక్రమాలకు నిర్వహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవడంతో పాటు, వేడుకలు నిర్వహించుకునే ప్రాంతంలో ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని. అలాగే కార్యక్రమాల నిర్వహణ ప్రదేశంలో తప్పనిసరిగా సిసి కెమెరాల ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ సిబ్బంది ఎర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. ఈ వేడుకలు జరిగే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఇండ్లవారికి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, వేడుకల్లో ఎలాంటి మత్తు పదార్థాల వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని. ప్రధానంగా ఈ వేడుకల వేళ యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో పోలీసులకు చిక్కితే జరిమానతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే వ్యవహరిస్తే సదరు వాహనదారులకు చట్టపరమైన తిప్పలు తప్పవని, రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో ట్రైసిటితో పాటు, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని. పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కల్సి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.




# ధనుర్మాసం చాలా విశిష్టమైనది

**- గోశాలలో సామూహిక పారాయణం మహాద్భుతం.**

**- తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ గిర్మాజిపేటలోని గోవిందాద్రి దేవాలయ ప్రాంగణంలోని గోశాలలో శ్రీ మహావిష్ణువు గోదాదేవిల వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన గోశాల పారాయణం గ్రూపు తొలి వార్షికోత్సవ వేడుకల పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ హాజరయ్యారు. గోవిందాద్రి గోశాల సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు తొలి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం వందలాది మంది మహిళలు సామూహికంగా పారాయణం చేశారు. జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ ప్రారంభించి మాట్లాడుతూ ఈ వైకుంఠ ఏకాదశిని వైష్ణవ ఆలయాలలో ఘనంగా నిర్వర్తించుకుంటున్నారని ధనుర్మాసం చాలా విశిష్టమైన మాసమని మార్గశిర మాసం నుండి ప్రారంభమయ్యే ఈ ధనుర్మాసం పుష్య మాసంలో పూర్తవు తుందని పుష్య మాసంలో పౌర్ణానికి ముందు వచ్చే ఏకాదశినే వైకుంఠ ఏకాదశి అంటారని అన్నారు. ఈ మాసం అంతా కూడా లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరస్వామిని, సీతా రామచంద్ర స్వామివార్లను విష్ణుమూర్తి అవతారంలో ఉన్నటువంటి దేవతలను పూజించటం మన సంస్కృతి అని వివరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.సుజాత, నిర్వాహకులు గర్నెపెల్లి సుధాకర్, దివ్వెల పూర్ణచందర్, ఆకుల రజనీ ప్రవీణ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు మీసాల ప్రకాష్. జారతి రమేష్, ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాసస్వామి, లక్ష్మణస్వామి, సభ్యులు బుచ్చన్న, ఏ.రవీందర్, వెంకన్న, ప్రవీణ్, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



**ఆకట్టుకున్న శోభాయాత్ర:**

అంతకుముందు ఉదయం గోవిందాద్రి గోశాల విష్ణు సహస్రనామ పారాయణం గ్రూపు ఆధ్వర్యంలో గిర్మాజిపేట లోని గోశాల నుంచి స్టేషన్ రోడ్డు, హెడ్ పోస్టాఫీస్, సికెఎం ఆసుపత్రి మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు, పురుషులు సామూహికంగా గోవింద నామాలు పఠిస్తూ జెండాలు చేబూని శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంది.

# 2026 నూతన సంవత్సర లేబర్ హాలిడే ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఆల్ షాప్ గుమస్తాల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పాత బీట్ బజార్లో కిరాణం షాప్ గుమాస్తాల సమీక్షంలో 2026 నూతన సంవత్సర లేబర్ హాలిడే ప్యాకెట్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఆల్ షాప్ గుమాస్తాల సంఘం జిల్లా అధ్యక్షులు ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గుమాస్తా కార్మికులు ప్రభుత్వమిచ్చిన నేషనల్ ఫెస్టివల్ తొమ్మిది హాలిడేస్ను తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు అలాగే నెలలో నాలుగు ఆదివారాలు మూడు సెలవులు వాడుకోవాలని వాడుకోనిచో ఇస్తున్న వేతన మీద డబుల్ జీతం తీసుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నెలకు 26 వేల రూపాయల వేతనము తీసుకొని బోనసు సర్వీసు ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యమును కార్మికులకు యాజమాన్లు కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేస్తూ నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా 8 గంటల పని దినాలు అమలుకై పెద్ద ఎత్తున గుమాస్తా కార్మికులు ఆందోళన ఉధృతం చేయాలని ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యాదగిరి. కుమారు. గోపాల్.శ్రీనివాస్ రఘు. మనోహర్. మురళి.వెంకటేష్.యాకయ్య. రమేష్. సాంబయ్య. పూర్ణచందర్. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబాలకు ఘనంగా నివాళులు

- జీవితాన్ని హేతువాద ఉద్యమానికి అంకితం చేసిన అంబాల
- గ్రామ అభివృద్ధిలో ఆయన పాత్ర మరువలేనిది

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 30:**

హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు అంబాల నరసయ్యకు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఆయన మృతి చెందిన సంగతి విధితమే. ఆయన స్వగ్రామమైన కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో మంగళవారం ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంధువులు మిత్రువర్గాలు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన గ్రామానికి చేసిన అభివృద్ధి మరువలేనిదని గ్రామస్తులు చెప్పుకున్నారు. గ్రామంలో ఉన్నత పాఠశాలను తీసుకురావటంలోనూ, దేవాలయం నిర్మాణంలోనూ, మూగజీవాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని గ్రామానికి పశువుల ఆసుపత్రి తీసుకు రావటంలో తదితర గ్రామ అభివృద్ధి పనులలో ఆయన చేసిన కృషి ఎంతో ఉందన్నారు గ్రామ అభివృద్ధిలో ఆయన కనిపిస్తున్నాడని గ్రామస్తులు చెప్పారు. అంతేకాకుండా గ్రామంలో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ మంచి నడవడికతో జీవితం కొనసాగించాలని హితవు చెప్పేవారని గ్రామస్తులు పేర్కొన్నారు. నోరారా పలకరించి అందరి శ్రేయోభిలాషులు అడిగే వారిని చెడు మార్గాలు పట్టవద్దని ముఖ్యంగా యువతకు బోధించే వారని వారు అన్నారు. హేతువాద ఉద్యమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో బలోపేతం చేసే కృషిలో ఆయన తన వంతుగా పాల్గొన్నారని హేతువాద ఉద్యమకారులు పేర్కొన్నారు. తన జీవితాన్ని హేతువాద ఉద్యమానికి అంకితం చేశారని ఆయన లేని లోటు ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. కాంగ్రెస్ వాదిగా రాజకీయాలకతీతంగా అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధిలో ముందుకు పోయాడన్నారు. ఆయనకు అంతిమ వీడ్కోలు పలుకుతూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, ఐఎంఏ రాష్ట్ర నాయకులు గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, హేతువాద సంఘం నాయకులు కన్నెగంటి అంజయ్య భోగ గిరి, కట్టెకోల చిన నరసయ్య, గౌడ సంఘం నాయకులు అమరగాని వెంకన్న, చిత్తలూరి నరసయ్య, బిఆర్ ఎస్ జిల్లా నాయకులు చామకూరి రాజు, ఇంటూరి శేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి శేషగిరిరావు, కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ శరత్, వెంకన్న, కొరివి వెంకటరత్నం, పొట్లపల్లి విప్లవ కుమార్ తదితరులు పాల్గొని అంబాల నరసయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు.



# నూతర సంవత్సర వేడుకలు సురక్షితంగా ఉండాలి

- సంబరాల పేరుతో రోడ్లపైకి రాకూడదు.
- మద్యం, మత్తుపదార్థాలు సేవించి పట్టుబడితే కేసులు తప్పవు.
- మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా ఎవరికి కించపరిచేవిగా, ఇబ్బందులకు గురిచేసేవిగా ఉండరాదని మిల్స్ కాలనీ సిఐ గారు ఒక ప్రకటనలో తెలిపారు. రాదారులపై వేడుకల పేరుతో కేక్ కట్చేయడం, యువత మధ్యంసేవించి బైక్ పై విన్యాసాలు చేయడం చేయరాదని అలా చేసినవారు పోలీసుల దృష్టికి వస్తే కేసులు నమోదుచేయడం జరుగుతుందని అన్నారు. హెూటల్స్, రెస్టారెంట్లలో జరిగే సంబరాలపై పోలీసులు ప్రత్యేక నిఘాఉంచుతారని డ్రగ్స్, ఇతర నిషేదిత పదార్థాలు వాడిన,సరఫరా చేసిన నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మధ్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జరిమానాతో పాటు లైసెన్స్ కూడ రద్దు చేయడం జరుగుతుందని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్, అతివేగం, సైలన్సర్ కఠోర శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేయరాదని, అలాగే మహిళల పట్లకూడ అసభ్యకరంగా ప్రవర్తించరాదని అన్నారు. అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోసం 100 కాల్ చేయాలని సూచించారు. వేడుకలు ప్రశాంతంగా జరుపుకొని పోలీసులకు సహకరించాలని కోరారు.

# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగదు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంత్రిని కలిసిన తెలంగాణ జర్నలిస్టు సంఘాల జేఏసీ

**హైదరాబాద్/ఖమ్మం, నీలగిరి వార్త డిసెంబర్ 30:**

తెలంగాణలో గతంలో ఇచ్చిన మీడియా అక్రిడిటేషన్ కార్డుల కంటే అధికంగానే ఇస్తామని, నిజమైన జర్నలిస్టులకు తమ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని రాష్ట్ర సమాచార, పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అక్రిడిటేషన్ల జీవో 252 విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఏదైనా పొరపాట్లు ఉంటే త్వరలోనే జర్నలిస్టు సంఘాలతో సమావేశమై సవరిస్తామని అన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ(టీజేఏ జేఏసీ) నాయకులు మంత్రి పొంగులేటిని కలిసి జీవో 252 సవరణతో పాటు జర్నలిస్టుల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అతి త్వరలో అన్ని జర్నలిస్టు సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుందని,అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని మరో జీవో తెస్తామని అన్నారు. డెస్క్ లో పనిచేసే వారికి, ఫీల్డ్ లో పనిచేసే జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలను అంచెలంచెలుగా అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 252 మార్గదర్శకాలలోని అభ్యంతరాలను నోటిఫికేషన్‌కు ముందు సవరించాలని, చిన్న పత్రికలు, కేబుల్ ఛానెళ్లతో పాటు ఎంపానల్మెంట్ కాకుండా ఉన్న ఇతర పత్రికలకు సంబంధించిన ప్రతి జర్నలిస్టుకు వారి సీనియారిటీని పరిగణనలోకి తీసుకొని అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని వారు కోరారు.రెండు కార్డుల వ్యవస్థకు బదులుగా, డెస్క్ జర్నలిస్టులకు కూడా జర్నలిస్టుల మాదిరిగానే ఒకే అక్రిడిటేషన్ కార్డు వ్యవస్థను కొనసాగించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు అయిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు 15 సంవత్సరాల సీనియారిటీ నిబంధన అసంబద్ధమని, ఈ నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన వారందరికీ ఎటువంటి షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించాలని, ఇందుకు కోసం వెంటనే ఆయా విభాగాలకు అధికారిక





ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు బీమా సౌకర్యం కల్పించాలని, 60 సంవత్సరాలు నిండిన జర్నలిస్టులందరికీ నెలకు రూ. పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జర్నలిస్టులకు దేశవ్యాప్తంగా రైల్వే ఫ్రీ పాసులు కల్పించాలని,అదేవిధంగా జర్నలిస్టుల వాహనాలకు టోల్ గేట్ ఫీజు నుంచి మినహాయింపు సదుపాయం కల్పించాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని, కమీషనర్ ను కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్లు మామిడి సోమయ్య (టీడబ్ల్యూజేఎఫ్), కే.కోటేశ్వర్ రావు(ఏడబ్ల్యూజేఏ), అనంచిన్ని వెంకటేశ్వరరావు(టీజే ఎస్ఎస్), పులిపలుపుల ఆనందం(ఐఎఫ్ డబ్ల్యూజే), రావికంటి శ్రీనివాస్(డబ్ల్యూజేఐ), గౌటి రామకృష్ణ, రాణా ప్రతాప్, కీర్తి సంతోష్ రాజు తదితరులున్నారు.

# దీనీ తాలిమీ బోర్డు అధ్యక్షుడిగా అబ్దుల్ రవూఫ్ ఖాన్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్, 30:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా జమియత్ దీనీ తాలిమీ బోర్డు అధ్యక్షుడిగా ముఫ్తీ మహమ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మి ఎన్నికయ్యారు. బోర్డు రాష్ట్ర అధ్యక్షులు మౌలానా మహమ్మద్ అబ్దుల్ ఖవీ ముఖ్య అతిథిగా పాల్గొన్న సమావేశంలో జిల్లాలోని పలు దీనీ తాలీమ్ మదర్సా లకు చెందిన నిర్వాహకులు, కరస్పాండెంట్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముఫ్తీ అబ్దుల్ ముజీబ్ సోహేల్ ఖాస్మి, ఉపాధ్యక్షులుగా మౌలానా మహమ్మద్ అబ్దుల్ అలీమ్ అత్హార్ రబ్బానీ, హాఫీజ్ మహమ్మద్ నజీర్ అహ్మద్, కోశాధికారిగా హాఫీజ్ నియమతుల్లా ఎన్నికయ్యారు. సమావేశంలో బోర్డు రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా ముఫ్తీ మహమ్మద్ జలాల్ ఉద్దీన్ ఖాస్మి, మౌలానా హిమాయతుల్లా హుసైనీ, మౌలానా మహమ్మద్ అబ్దుల్ గనీ రషాదీ, ముఫ్తీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్ లఫ్జీ, ముఫ్తీ అబ్దుల్ రహ్మాన్, మహమ్మద్ మియా ఖాస్మి, మౌలానా జకరియా ఫహద్ తదితరులు పాల్గొన్నారు.



# ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఏదులాపురంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 30:**



ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ లో ఏదులాపురం చెరువు నాలాపై రూ. 20.25 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్ నిర్మాణ పనులకు, సాయి గణేష్ నగర్ లోని ఎన్.ఎస్.పి. కాల్వపై రూ. 15.70 లక్షలతో చేపట్టనున్న కల్వర్ట్, పోలేపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో రూ. 25 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో 2 కల్వర్ట్ లు, డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో అవసరమైన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేయించి రోల్డ్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి రోడ్డును సిమెంట్ రోడ్డుగా మారుస్తామని, దాంతో పాటు డ్రైనేజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేసి ఏదులాపురంను రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ మున్సిపాలిటీగా తయారు చేస్తామని తెలిపారు. శాశ్వతంగా త్రాగునీటి తో సహా స్థానికంగా కావలసిన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ నను సరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోలేపల్లి డబల్ బెడ్ రూంల 56 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరిలో జరిగే ఉరుసు దర్గా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి, ఉరుసు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జనవరి మాసంలో జరుగు ఉర్సు దర్గా ఉత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మురళీధర్ రావు మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ల సహకారంతో అతి వైభవంగా జరుపుటకు వరంగల్ మహా నగర పాలక సంస్థ ద్వారాపనులు చేపడుతుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు మంగళవారం రోజున ఉర్సు దర్గా ప్రాంగణం ఉర్సు గడి ప్రాంతాలలో ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా జి డబ్ల్యుఎంసి శానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను లతో కార్పోరేటర్ మరుపల్ల రవి కలసి తిరుగుతూ ఉర్సు దర్గా గడి ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలను పారిశుధ్య కార్మికులచే తొలగింప చేస్తామని దర్గా గడి ప్రాంతాలతో పాటు చుట్టు ప్రక్కన గల రహదారులలో ఎగుడుదిగుడు ఉన్న ప్రదేశాలలో సమాంతరంగా ఉండుటకు డస్ట్ పోయిస్తామని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా మాట్లాడుతూ జనవరి 11,12, 13 వ తేదీలలో జరుగు ఉర్సు దర్గా ఉత్సవాలకు వేలాది మంది భక్తులు పాల్గొంటారని వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రజాప్రతినిధులు అధికారులు అన్ని విధాల ఏర్పాట్లకు చొరవ చూపాలన్నారు. ఈ పరిశీలనలో జి డబ్ల్యు ఎం సి సూపర్వైజర్ గోల్కొండ శ్రీను ముస్లిం నాయకులు ఎండి చాంద్ పాషా అహమద్ నబి అంజద్ ఇస్మాయిల్ బిలాల్ జవాన్లు కృష్ణ ఆదాం రమేష్ లు ఉన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఫర్టిలైజర్ షాప్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గాంధారి మండలంలోని మౌనిక ఫర్టిలైజర్ షాప్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాప్‌లోని ఎరువుల నిల్వలు, అమ్మకాలు, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలన్నారు. అక్రమ నిల్వలు, అధిక ధరలకు విక్రయాలు, బిల్లులు ఇవ్వకుండా అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చూడాలని, కృత్రిమ కొరత సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని షాప్ నిర్వాహకులను ఆదేశించారు. అలాగే షాప్ ముందు ఎరువుల నిల్వల వివరాలు, ధరల పట్టిక, జిల్లా , రాష్ట్ర టోల్‌ఫ్రీ నంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, తహసిల్దార్ రేణుక , ఏ ఈ ఓ రాజలింగం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




# సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మహా శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్, జాతర చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మహా శివరాత్రి జాతర నిర్వహించనున్న నేపథ్యంలో వేములవాడ లోని భీమేశ్వర సదన్ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జాతర సమన్వయ సమావేశాన్ని మంగళవారం జాతర చైర్మన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అద్యక్షతన నిర్వహించగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమెల్యే ఆది శ్రీనివాస్ ఎస్పీ మహేష్ బీ గితే అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఏఎస్పీ సిఐ వీరప్రసాద్ ఆలయ ఈఓ రమాదేవి ఆలయ అధికారులు పోలీసులు అన్ని ప్రభుత్వ విభాగాల్లో అధికారులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.









# చల్ల శ్యాంసుందర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

కోల్ బెల్ట్ భూపాల్ పల్లి జి.ఎం కార్యాలయంలో నూతన బాధ్యతలు చేపట్టిన పర్సనల్ మేనేజర్ చల్ల శ్యాంసుందర్ కు గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం స్వాగతం తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భూక్యా మోహన్, హేమ నాయక్, సికిందర్ సింగ్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమస్యలను అధికారి దృష్టికి తీసుకువెళ్లినట్లు పరిష్కారం చేయాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన శ్యాంసుందర్ సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, లకావత్ శ్రీనివాస్, రవి, కుమార్, శోభన్, బలరాం, రమేష్, శ్రీను, ఇస్తరి, శంకర్, వీరన్న, రాము, రాజేష్ పాల్గొన్నారు.



# వైభవంగాముక్కోటి (వైకుంఠ)ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

కామారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా గురువరేణ్యులు ,బ్ర.శ్రీ గంగవరంవిజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో..ధార్మిక, ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి ముందుగా ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ.తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో ముక్కోటి ఏకాదశి పర్వకాలమును పురస్కరించుకొని ఈరోజు అనగా తేది:30-12-2025 మంగళవారము రోజున ఉదయము 5 గంటల నుండి సాయంకాలము వరకు సమస్త భక్తులు వైకుంఠద్వారము ద్వార ఆలయములో కొలువుదీరిన దేవతా మూర్తుల దర్శనము చేసుకొని భగవత్ కృపకు పాత్రులైనారు.ఈ సందర్భంగా ఆలయములో కొలువైన దేవతామూర్తులకు విశేష అభిషేక పూజాకార్యక్రమాలు వైభవంగా జరిగాయి.ఇట్టి కార్యక్రమములో అర్చక బృందము,ఆలయ కమిటి సభ్యులు, భవానీ మహిళా సేవాసమితి సభ్యులు మరియు సమస్త భక్తమహాశయులు పాల్గొన్నారు.యజ్ఞం సంపత్కుమార శర్మ 8885299917(ప్రధానార్చకులు)

**ఆలయ కమిటి :**



సుతారి అంజయ్య (అధ్యక్షులు)బొంబోతుల రవీందర్ గౌడ్ (కార్యదర్శి) బెల్దె విశ్వనాథం (కోశాధికారి)మరియు కార్యవర్గ సభ్యులు

శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము, పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ,కామారెడ్డి (జిల్లామం),తెలంగాణ.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ "మోదీ గిఫ్ట్" పేరుతో సైకిళ్ల పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు - బీజేపీ వేములవాడ రూరల్ పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో హనుమాజీపేట మరియు చెక్కపల్లి గ్రామాలలో కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ "మోదీ గిఫ్ట్" పేరుతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధి లోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అండగా నిలవాలన్న లక్ష్యంతోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాదు ప్రతిరోజూ ప్రజల మధ్య ఉండి, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టే నాయకుడు బండి సంజయ్ గారేనని డాక్టర్ వికాస్ ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు పాఠశాలలకు సులభంగా చేరుకునేందుకు ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు. కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో బండి సంజయ్ చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో %వీజూా% కిషన్, ప్రిన్సిపల్ శ్రీకాంత్ రావు, హనుమాజీపేట సర్పంచ్ జంకే మధు,బొల్లారం సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్, అడ్డిక లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్యా తిరుపతి, అచ్చన్నపేట ఉప సర్పంచ్ దానే తిరుపతి, నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ,వార్డు సభ్యులు జిల్లా ఉప అధ్యక్షులు బండ మల్లేశం, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి తోట శేఖర్,మండల ఉపాధ్యక్షులు పల్లికొండ నారాయణ, లింగంపల్లి కుంటయ్య, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు ఆదేపు విజయ్, కల్లెడ్ల నరేష్, కంకణాల రాజు, ఆది జలంధర్, నల్ల వెంకటరెడ్డి, లింగంపల్లి రాజు, చొప్పరి కరుణాకర్, కొండవీని ప్రశాంత్, మార కరుణాకర్ రెడ్డి, రోడ్ల మహేష్, సింగరవేణి హరీష్, అడ్డిక సంతోష్ రెడ్డి సీనియర్ నాయకులు , ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# వైభవంగాముక్కోటి (వైకుంఠ)ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం







- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రత్యేకం- జిఎం ఎన్. రాధాకృష్ణ..
- బాధ్యతే కాదు అదృష్టం - మున్సిపల్ కమిషనర్ రాజలింగు.
.- సేవలు అభినందనీయం
- సిపి అంబర్ కిషోర్ ఝూ..- మరో మినీ తిరుమల - కుమార్ దీపక్ స్వస్తిక జయస్వాల్ దంపతులు...

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

మంచిర్యాల జిల్లా మందమర్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం వేకువజామున స్వామివారికి అభిషేకం పూజల అనంతరం వైకుంఠ ద్వార దర్శనాన్ని ప్రారంభించారు. గోవర్ధన గిరి అనంతచార్యులు, నరసింహ చార్యులు ఇతర పండితులు, అర్చకులు, పలువురు స్వాములతో కలిసి సంప్రదాయబద్ధంగా వైకుంఠ ద్వారాలను తెరిచారు. విజయవాడ నుండి వచ్చిన ప్రత్యేక బృందాలు రాత్రి 12:05 గంటల సమయంలో అన్నప్రసాదలను తయారు చేయడం మొదలుపెట్టారు. ఉదయం నుండి పోటెత్తిన భక్తులతో ఆలయం ప్రాంగణం నుండి మొదలు కోల్ బెల్ట్ రహదారి ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసి పోయింది. బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, సిఐ శశిధర్ రెడ్డి నిత్య పర్యవేక్షణలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్, వాహనాల పార్కింగ్ సమస్యలు లేకుండా చూస్తూ భక్తుల పట్ల ఎంతో ఓర్పుతో పోలీస్ సిబ్బంది, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది వ్యవహరించారు. వేకువ జామున మొదలైన పూజ కార్యక్రమంలో జిఎం ఎన్. రాధాకృష్ణ సహా పలువురు దంపతులు, ప్రముఖులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్వస్తిక జయస్వాల్ దంపతులు, రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ దంపతులు, డీసీపీ భాస్కర్, ఏసిపి రవి కుమార్, తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కుటుంబ సభ్యులతో శ్రీవారి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇరువై ఐదు వేల మందికి పైగా భక్తులు మందమర్రికి వచ్చి దర్శనం చేసుకోవడం అనంతరం సమీపంలోని శ్రీ హరి హర దేవస్థానం, పాలచెట్టు శ్రీ పంచముఖి ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ క్యూ లైన్లు, భారీ గేట్స్ ఏర్పాటు చేయడం సేవకులు ద్వారా క్యూలైన్లో ఉన్నా భక్తులకు త్రాగు నీళ్ళు, చలి తీవ్రతకు టీ, వేడి త్రాగు నీరు అందించారు. ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కోల్ బెల్ట్ లో ప్రత్యేక గుర్తింపు పొందిందని సింగరేణిలో సేవలు అందించిన అందిస్తున్న అధికారులు, ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబాలు, కార్మిక ప్రాంత ప్రజలకు సుపరిచితమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అన్నారు. రంగుల హరివిల్లు లాంటి సింగరేణిలో కార్మికులు కార్మిక ప్రాంత ప్రజల కోసం వెలసిన మందిరాలకు సింగరేణి సంస్థ స్థలం ఇచ్చిందని అర్చకులు, పండితులు సంకల్పం శ్రమ భగవంతుని ఆశీస్సులతో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతు వేలాది మంది భక్తులు వచ్చే సమయంలో విధి నిర్వహణలో ఇక్కడ భాగం కావడం బాధ్యత మాత్రమే కాదు భగవంతుని ఆశీస్సులతో అదృష్టం వచ్చిందని అని అన్నారు. రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ దంపతులు మాట్లాడుతూ సుమారు ఇరువై ఐదు వేల మందికి పైగా వచ్చిన భక్తులకు సేవలు అందిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, సేవకులు, పోలీస్ శాఖ, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, మున్సిపల్ శాఖ, ముఖ్యంగా విద్యుత్ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులను అభినందిస్తూ కృత్ఙతలు తెలిపారు. వేడుకలో ఎలాంటి చిన్న సమస్య తెల్లెత్తకుండా నిత్య పర్యవేక్షణ చేయడం రెప్పపాటులో తలెత్తే సమస్యలు లేకుండా విధులు నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్వస్తిక జయస్వాల్ దంపతులు మాట్లాడుతూ జిల్లాలో గూడెం గుట్ట సత్యనారాయణ స్వామి ఆలయం గురించి ప్రత్యేకంగా విన్నాం అని మందమర్రి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వచ్చాక తెలిసింది ఇది మరో మినీ తిరుమల అని అన్నారు. ఇన్ని వేల మంది భక్తులు ఒకే చోట చూడటం ఆనందంగా ఉందని భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరారు. ఇన్ని వేల మంది భక్తుల కోసం నిమిషం తీరిక లేకుండా విధులు నిర్వహిస్తున్న అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందిని అభినందించారు. ఆలయ అర్చకులు అనంతచార్యులు నరసింహ చార్యులు నెల రోజుల పాటు శ్రమించిన తిరు వారి సేవలు నేడు కనిపిస్తున్న ఈ సౌకర్యాలు అద్దం పడుతున్నాయని అన్నారు. సిఐ శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో మందమర్రి సర్కిల్ పరిధి లోని ఎస్సైలు మందమర్రి ఎస్సై ఎస్.రాజశేఖర్, కాసిపేట ఎస్సై ఆంజనేయులు, రామకృష్ణాపూర్ ఎస్సై జి.రాజశేఖర్, దేవపూర్ ఎస్సై గంగారాం దేగ కనులతో వ్యవహించారు..

# ఆటో డ్రైవర్లే ప్రయాణికుల ప్రాణ రక్షకులు

- మద్యం వద్దు జాగ్రత్త ముద్దు
- ట్రాఫిక్ నియమాల పాటింపుతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట
- వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి హెచ్చరిక

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30 :**

రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాల పాటింపు, సురక్షితంగా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పొల్యూషన్ పత్రాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతలో ఆటో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ బాధ్యతాయుతంగా వాహనం నడిపితే అనేక రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. అటోలో తమ కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల ఫోటోలు ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపే సమయంలో లేదా తప్పులు చేయబోయే సమయంలో ఆ ఫోటోలను చూసి కుటుంబ భవిష్యత్తును గుర్తు చేసుకుని బాధ్యతగా వ్యవహరిస్తారని అన్నారు. మీరు చేసే చిన్న తప్పు కూడా ఒక కుటుంబాన్ని రోడ్డుపాలయ్యే పరిస్థితికి తీసుకెళ్లవచ్చని హెచ్చరించారు. ఎలాంటి తప్పులు చేయకుండా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



ఏదైనా అనుమానాస్పద సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. కొంతమంది ఆటో డ్రైవర్ల తప్పు ప్రవర్తన వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తోందని, అలాంటి వారి వివరాలను పోలీసులకు అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఆటోకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రతి డ్రైవర్ వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని స్పష్టం చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ వర్తించాలంటే లైసెన్స్ తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. అందరూ అవసరమైన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో సమస్యకు పరిష్కారం

- రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్ కృతజ్ఞతలు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30 :**

రామగుండం పట్టణంలోని 28, 29 డివిజన్లలో అత్యవసరంగా 20 ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు వ్రాతపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటనే సానుకూలంగా స్పందించి, రామగుండం మున్సిపల్ కమిషనర్‌తో పాటు అడిషనల్ కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీకి లేఖ రాసి, సమస్యను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే లేఖ అందగానే, ఆయన సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యపై వినతి పత్రం అందిన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, సమస్య పరిష్కారానికి చురుకైన చర్యలు తీసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌కు రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన అడిషనల్ కలెక్టర్,కార్పొరేషన్ కమిషనర్ అరుణ శ్రీకి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు

- శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలి
- అర్ధరాత్రి 12.30 లోపు వేడుకలు ముగించాలి
- డీజేలు, బాణసంచాపై పూర్తిస్థాయి నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 30 :**

రామగుండం పోలీస్ శాఖ తరఫున రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ఆనందం కోసం భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఆనందంగా వేడుకలు జరుపుకోవాలి కానీ చట్టానికి లోబడి మాత్రమే జరుపుకోవాలని సూచించారు.డిసెంబర్ 31 రాత్రి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ డిసెంబర్ 31వ తేదీ రాత్రి 10.00 గంటల నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి, బ్రెడ్ ఓవర్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకో వాలి. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలు డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించు కోవాలని కోరారు. ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముమ్మురంగా పోలీసుల పర్యవేక్షణడిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక సానిక పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, షీ టీమ్స్, మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాల నివారణ, అక్రమ సిట్టింగులు, బహిరంగంగా మద్యం సేవించడం, గుంపులుగా తిరుగుతూ మహిళలను వేధించడం వంటి సంఘటనలను అరికట్టేందుకు నిరంతర పర్యవేక్షణతో ముమ్మురంగా పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి 12.30 లోపు వేడుకలు ముగించాలి ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలను అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు పొందాలని తెలిపారు. కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలకు అనుమతి లేదని, వేడుకల ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, సెక్యూరిటీ సిబ్బంది నియామకం తప్పనిసరి అని స్పష్టం చేశారు.డీజేలు, బాణసంచాపై నిషేధం ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అర్కెస్ట్రా, డీజేలు, మైకుల వినియోగం, బాణసంచా పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.మద్యం దుకాణాలు సమయపాలన పాటించాలి మద్యం దుకాణాలు, వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లు ప్రభుత్వం అనుమతించిన సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు డిసెంబర్ 31 రాత్రి 10.00 గంటల నుండి నిర్వహించే స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం సేవించి నిర్లక్ష్యంగా, వేగంగా వాహనాలు నడిపిన వారిని అదుపులోకి తీసుకొని వాహనాలు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం, బ్రెడ్ ఓవర్ వంటి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత భవిష్యత్తు దృష్టిలో ఉంచుకోవాలి ముఖ్యంగా యువతపై ఏదైనా కేసు నమోదైతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాల కోసం వీసాలు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత మద్యం సేవించకుండా జాగ్రత్త వహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ముందస్తు



భద్రతా చర్యలువేడుకల సందర్భంగా ఎలాంటి అవక్రతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికెట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

**డ్రగ్స్‌పై కఠిన చర్యలు**

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

**పోలీసులకు సహకరించాలి**

ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, యువత శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, కుటుంబ సమేతంగా తమ ఇళ్లలో సంతోషంగా, చట్టబద్ధంగా నిర్వహించుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

# ఎంపీడీవో, ఎంపీఓలకు కమాన్‌పూర్ సర్పంచ్ ఘన సన్మానం

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 30 :**

కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మంగళవారం కమాన్‌పూర్ ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ సౌమ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజాసేవల సమర్థవంతమైన అమలుపై ఇరువర్గాలు సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సర్పంచ్ పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం పరస్పర సహకారం కొనసాగుతుందని ఎంపీడీవో, ఎంపీఓలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.



# బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో జనవరి 16వరకు అక్యుప్రెషర్ సుజోక్ అయస్కాంత,వైబ్రేషన్ థెరపీ ఉచిత చికిత్స హెల్త్ క్యాంపు

- ఎలాంటి మందులు లేకుండ
-శరీరంపై -ఒత్తిడి కలిగించి
అయస్కాంత పద్ధతుల్లో
-జబ్బులకు చికిత్స..
- కొండ దేవయ్య పటేల్
- రాష్ట్ర గౌరవ అధ్యక్షులు
- బీసీ సాధికారత సంఘం
- పొలాస నరేందర్ ఇంచార్జ్
- బీసీ సాధికారత సంఘం
- ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో జనవరి 1 నుండి 6 వరకు వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో జరుగు ఉచిత ఆరోగ్య క్యాంప్ లో వ.ముకేష్ చౌదరి అక్యుప్రెషర్లో డి.ఏ.టీ,మరియు వ.గురుప్రీత్ సింగ్ అక్యుప్రెషర్లో డి. ఎ. టీ, గార్లు పాల్గొని మోకాలి నొప్పులు, ఉభకాయం, రక్తపోటు, మధుమేహం,గ్యాస్ - మలబద్దకం, గర్భాశయ నొప్పి,వెన్ను,కీళ్ల నొప్పులు, దీర్ఘకాలిక తలనొప్పి,సయాటికా, కంటి, ముక్కు,గొంతు,చెవి సమస్యలు ఎత్తు పెరగడం,పక్షవాతం, ఫైల్స్ మలవ్యాధి, డిప్రెషన్,మానసిక ఒత్తిడి,చేతుల్లో,పాదాల్లో తిమ్మిరి – జలదరింపు వంటి వ్యాధుల నయం కొరకు చికిత్స పూర్తిగా ఉచితంగా చేయడుదు. ఇట్టి అవకాశాన్ని అవసరం అన్నవారందరు తప్పని సరిగా సకాలంలో చికిత్సను వినియోగించుకోవాలని నిర్వాహకులు డా.కొండ దేవయ్య పటేల్ అధ్యక్షులు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం, గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు,మారం కుమార్ ప్రతినిధి, ఇల్లందుల వెంకటేష్ పట్టణ బీసీ సాధికారిత సంఘము ప్రధాన కార్యదర్శి గార్లు కోరారు.జబ్బులు ఉన్నవారికి చికిత్స పూర్తిగా ఉచితమని,ఒకే సారి రిజిస్ట్రేషన్ ఫీజు 100 రూపాయలు మాత్రం చెల్లించాలని వ్యాధులకు మందులు లేకుండా చికిత్స పూర్తిగా ఉచితంగా చేస్తారని, జనవరి 1 నుండి జనవరి 6 వరకు ఉదయం 8.00 గంటలనుండి 2.00 గంటల వరకు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు చికిత్స చేస్తారని నిర్వాహకులు కొండ దేవయ్య, పొలాస నరేందర్,మారం కుమార్, ఇల్లందుల వెంకటేష్, .కూరగాయల మల్లేశం, పిల్లల నర్సింహులు వేముల రవీందర్ పటేల్ లు తెలిపారు.ఇట్టి ఆరోగ్య ఉచిత క్యాంపు వివరాలను బీసీ సాధికారిత సంఘం నేతలు,సభ్యులు అందరికి తెలియపరచగలరని, కార్యక్రమంలో పాల్గొని, చికిత్స పొందు వారికి, చికిత్స చేయు దాక్టర్లకు అందుబాటులో ఉండి సహకారాన్ని అందించి ఉచిత ఆరోగ్య క్యాంపు ను విజయవంతం చేయగలరని బీసీ నేతలను,సభ్యులను నిర్వాహకులు కోరారు.

# విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా రవాణా అధికారి...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో ఆటో రిక్షాలు మరియు ఇతర వాహనాల ద్వారా ప్రయాణించే విద్యార్థుల భద్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని,జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు ఆటో రిక్షాలు,మినీ క్యాబ్‌లపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, పిట్లం, తాడ్వాయి,కామారెడ్డి ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను గుర్తించి,సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వాటిని సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ..విద్యార్థుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితమైన వాహనాల్లో ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని, అలాగే రహదారి భద్రతా నియమాలు పాటించేలా రవాణా శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





# అలసత్వం వహించిన చర్యలు తప్పవు

యూరియాను ఒకే దగ్గర నిలువ చేయడం పై కలెక్టర్ ఆగ్రహం

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 30 నీలగిరి వార్త**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక వ్యవసాయ కేంద్రం, యూరియా లభ్యత, సరఫరాను పర్యవేక్షిస్తున్నారు, యూరియా కొరత లేకుండా రైతులందరికి అందేలా చూడాలని, అవసరమైతే ఉదయం 6 గంటల నుంచే అమ్మకాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు, కృత్రిమ కొరత సృష్టించవద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ఒం.. రైతుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సరఫరాలో జాప్యం చేయకుండా చూడాలని, ఎక్కడ యూరియా సమస్య తలెత్తకుండా,ఎరువుల క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా నిలువచేసుకునే విధంగా చేయాలని, రైతులకు అవసరమైన యూరియా సరఫరాను అందించేందుకు అధికారులు అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసి పకడ్బందీ చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెద్దకొత్తపల్లి వ్యవసాయ కేంద్రంలో యూరియాను



ఒకే దగ్గర దంపు చేయడంపై సంబంధిత అధికారులపై కలెక్టర్ ఆగ్రహం చేశారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారీ యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల్లో గ్రామాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని సూచించారు.

# శంషాబాద్ జోన్ ఏర్పాటు కు మీ సహకారం మరువలేనిది

## కార్తీక్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలిపిన,శంషాబాద్ నాయకులు

**శంషాబాద్. డిసెంబర్ 30. నీలగిరి వార్త**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ లో శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడంలోరాజేందర్ నగర్ తెరాస పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి పాత్ర మరువలేనిదని టిఆర్ఎస్వి రాష్ట్రనాయకుడు మంచర్ల శ్రీనివాస్ అన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ తో పటు వివిధ గ్రామాలను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేసి శంషాబాద్ ను చార్మినార్ జోన్ లొ కలపడంతో ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమం మొదలయ్యింది. ఈ ఉద్యమానికి అయన అండగా నిలబడి మార్గదర్శలో చేశారాని మంచర్ల శ్రీనివాస్ తెలిపారు. తెరాస పార్టీ నాయకులు జేఏసీ నాయకులు కలసి అనేక పోరాటాలు చేశారు. దీనితో ప్రభుత్వం దిగి వచ్చి శంషాబాద్ జోన్ ప్రకటించిందని వివరించారు. ఈ పోరాటానికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి , కార్తీక్ రెడ్డి సంపూర్ణ మద్దతు ప్రకటించిన శీదుకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లోని నివాసంలో కలసి ధన్యవాదాలు తెలిపి శాలువా. పూలమాల తొ సన్మానం చేశారు. కార్తీక్ రెడ్డి ని కలిసిన వారిలో శంషాబాద్ టిఆర్ఎస్ నాయకులు భైరమోని మల్లేష్ ముదిరాజ్, కొలను ప్రదీప్ రెడ్డి. చిన్నగశీడు రాజేందర్ ,సలివేంద్రి వెంకట్ రెడ్డి ,వీరమళ్ళ హన్మంత్ ముదిరాజ్ ,గుంటి చరణ్ , తదితరులు పాల్గొన్నారు.



# పెద్దకొత్తపల్లి కస్తూరిబా బాలికల విద్యాలయం లో చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

## - రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శరణ్య

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 30 నీలగిరి వార్త**

తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు కొల్లాపూర్ కోర్టుల పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు న్యాయ విజ్ఞాన సదస్సులలో భాగంగా కొల్లాపూర్ మండల న్యాయ సేవా అధికార సంఘం ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి కస్తూరిబా బాలికల విద్యాలయం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కొల్లాపూర్ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శరణ్య హాజరైన బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు మీ యొక్క చదువును మీరు ఏ రంగంలో వెళ్లదలచుకున్నారో అట్టి సబ్జెక్టులను ప్రణాళికాబద్ధంగా నిర్దేశించుకొని లక్ష్యం సాధించే దిశగా ప్రయాణించాలని, బాలికలను సీనియర్ల పేరుతో ర్యాగింగ్ చేయడం పెద్ద నేరమని, అట్టి వారు ర్యాగింగ్ కు పాల్పడితే వారు చట్టం ప్రకారం శిక్షారులు అవుతారని తెలిపారు. బాలికలు సెల్ ఫోన్లు తమ చదువులో భాగంగా ఉపయోగపడే విధంగా వాడుకోవాలి తప్ప వేరే తప్పుడు మార్గంలో ఉపయోగించుకోవద్దని, బాల్య వివాహాల నిర్మూలనకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ మధ్య చాలా పోక్సో కేసులు నమోదవుతున్నాయని, పోక్సో బాధితులుగా బాలికలు గురికాకుండా గుడ్ టచ్ మరియు బాడ్ టచ్ గురించి అవగాహన కలిగి స్వీయ రక్షణ కొరకు కరాటే వంటి పోరాట పటిమ సాధన కలిగివుండాలని తెలిపారు, అందుకు విద్యార్థినులు మా అందరికీ విద్యాలయం వారు కరాటే శిక్షణ ఇస్తున్నారని మేమందరమూ అందులో నైపుణ్యం పొందుతున్నామని న్యాయమూర్తికి తెలిపారు. ఇట్టి సదస్సుకు హాజరైన బార్ అధ్యక్షులు పోతుల నాగరాజు మాట్లాడుతూ బాలికలు రక్షణ చట్టాలపై అవగాహన కలిగివుండాలని, మహిళలకు అన్ని రంగాలలో, ఉద్యోగాలలో రిజర్వేషన్ విధానం ఉన్నది, మీరు కేటాయించుకున్న వాటిలో అట్టి రిజర్వేషన్ సౌకర్యంతో లబ్ది పొందాలని తెలిపారు. న్యాయవాది వి. మధుసూదన్ రావు బాలికల అక్షరాస్యత పెంపొందాలని, బాలికలు వారికి ఏమైనా సమస్యలు వస్తే తల్లితండ్రులకు, అధ్యాపకులకు తెలియజేయాలని, బాలికల రక్షణ కొరకు చాలా చట్టాలు ఉన్నాయని బాలికలకు తెలియజేశారు. న్యాయవాది యం.డి. ముబీన్ బాల్య వివాహాలు, ఆన్లైన్ బెట్టింగ్ లు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, పంపే మెసేజ్ లు, వీడియోలు డిలీట్ చేసినా సైబర్ నేరస్థులు వాటిని సేకరించి బ్లాక్మెయిల్ చేసే ఆస్కారం ఉంటుందని, జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఇట్టి సదస్సుకు స్థానిక సర్పంచ్ బెట్టరీ రేణుక నాగరాజు, విద్యాలయం ఎస్.ఓ. వి.ఎస్ . ప్రమీల, శ్రీలత, బోధన,






బోధనేతర సిబ్బంది, ఎస్.ఐ. వి. సతీష్, కోర్టు సూపరింటెండెంట్లు అజయ్ కుమార్, శ్రీనివాసులు, కోర్టు పోలీసు కానిస్టేబుల్ రాముడు, లోక్ అదాలత్ సిబ్బంది భోగ హరికృష్ణ, గ్రామస్థులు నాగరాజు, పారా లీగల్ వాలంటీర్ మధుసూదన్, న్యాయశాఖ సిబ్బంది హాజరయ్యారు.

# శ్రీరాంపూర్ తహసిల్దార్‌కు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 30: నీలగిరి వార్త**

పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండల తహసిల్దారుగా విధులు నిర్వహించిన పుల్లూరు జగదీశ్వర్ రావుకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించడం సంతోషకర పరిణామంగా మారింది. శ్రీరాంపూర్ మండలంలో అతి తక్కువ కాలంలోనే బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ రెవెన్యూ పరిపాలనలో తనదైన ముద్ర వేసినందుకు ఈ పదోన్నతి ఆయన సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నారు.భూవివాదాలు, రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంలో వేగవంతంగా స్పందిస్తూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించడం ద్వారా అధికారుల నుంచి మంచి ప్రశంసలు పొందారు. ప్రభుత్వ ఆదేశాలను సమర్థంగా అమలు చేయడంతో పాటు కార్యాలయ వ్యవహారాల్లో పారదర్శకతను పాటించడం ఆయన పనితీరుకు ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయి పదోన్నతులు సాధించి పరిపాలన రంగంలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు




# శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు శివ ప్రకాష్ ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త ప్రతినిధి/ శంకర్‌పల్లి:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలోని శ్రీ గోసగుండ్ల శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు శివ ప్రకాష్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శివ ప్రకాష్ మాట్లాడుతూ స్వామివారి దీవెనలతో కాలనీవాసులు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్టు తెలియజేశారు. ఫనిగిరి కాలనీ అధ్యక్షుడు అజయ్, ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి.. శివ ప్రకాష్ ను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, తోట శ్రీను, స్వామి, శ్రీను స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు రవి యాదవ్, కళ్యాణ్, ప్రవీణ్ కుమార్, గణేష్, గానీ, హరీష్, మహేష్, అసిఫ్, వల్లీ, రిషి గౌడ్ ఉన్నారు.



# సొంత డబ్బులతో ప్రజల ఇంటి టాక్స్ లు చెల్లించిన - కావలిపట్టాభి

**శంషాబాద్. డిసెంబర్ 30. నీలగిరి వార్త**

శంషాబాద్ మండలం లోని ముచింతల గ్రామానికి చెందిన పంచాయతీ సభ్యుడు కావలి పట్టాభి తన సొంత డబ్బులతో వార్డులోని ప్రజలందరి ఇంటి టాక్స్ లు ను చెల్లించి ఆదర్శంగా నిలిచారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన జొన్నాడ రాఘవేందర్ ప్యానెల్ లో నాలుగో వార్డు సభ్యుడిగా పోటీ చేసిన కావలి పట్టాభి ఘనవిజయం సాధించారు. అయితే ఆయన ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తన వార్డులోని ప్రతి ఇంటికి ఏడాది పాటు చెల్లించాల్సిన ఇంటి పన్నులను ఒకేసారి చెల్లించారు. తన వార్డులో దాదాపు 40 ఇల్లు ఉండగా వారందరూ చెల్లించాల్సిన ఏడాది ఇంటి పన్నులను పట్టాభి చెల్లించి మాట నిలబెట్టుకున్నారు. తనను గెలిపించిన ప్రజల సంతోషం కోసం అవసరం అయిన కార్యక్రమాలు క్రమం తప్పకుండ చెపడతానని పట్టాభి అన్నారు. వార్డు అభివృద్ధి కీ చిత్త శుద్ధి తొ కృషి చేస్తానని తెలిపారు..



# ఆవుసలికుంట గ్రామంలో బాలల హక్కులపై సమావేశం

## - గ్రామ సర్పంచ్ మంగమ్మ

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 30 నీలగిరి వార్త**

అచ్చంపేట నియోజకవర్గంలోని ఆవుసలికుంట గ్రామంలో బాలల హక్కులపై సమావేశం కో నెర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మంగమ్మ. పాల్గొని మాట్లాడుతూ. గ్రామంలో ఉన్న 18 సంవత్సరాల లోపు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని వారి చదువుకు అందరు సహకరించాలని కోరారు. పిల్లలను పనిలో పెట్టరాదని. పిల్లలను ఇతర ప్రదేశాలకు తరలించరాదని. పిల్లలపై లైకు వేధింపులు చేయ రాదు. చిన్న వయసులో పిల్లలకు బాల్య వివాహాలు చేయరాదని. ఇలాంటివి గ్రామంలో జరుగుతే చర్యలు తీసుకుంటామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మదు. పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య. కో నెర్ ఎన్జీవో ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు. స్వామి జగదీష్ ఆనంద్ రెడ్డి. అంగన్వాడి టీచర్లు ఉమ.చెనమ్మ. వివో ఏ అమి ధాబేగం. ఐదో వార్డు సభ్యులు గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నార.




# మిలీనియం సీన్ డాన్స్ అకాడమీకి 25 ఏళ్లు

**పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 30: నీలగిరి వార్త**

కరీంనగర్‌లోని మిలీనియం సీన్ డాన్స్ అకాడమీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ కళాభారతిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పనికి చెందిన దంతనపల్లి స్వామిని చీఫ్ గెస్ట్‌గా ఆహ్వానించారు.ఈ సందర్భంగా శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్యక్రమానికి హాజరై ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాన్స్ అకాడమీలు కళారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, 25 సంవత్సరాలుగా మిలీనియం సీన్ డాన్స్ అకాడమీ అనేక మంది యువ కళాకారులను తయారు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పనికి చెందిన దంతనపల్లి స్వామిని ఞామీ అవార్డుతో పాటు ప్రత్యేకంగా సన్మానించారు. కళలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయడం గర్వకారణమని తెలిపారు.కార్యక్రమంలో అకాడమీ నిర్వాహకులు, డాన్స్ గురువులు, విద్యార్థులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. 25 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.







# దేవాలయము దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**మెదక్ ప్రతినిధి నీలగిరి వార్త డిసెంబర్ 30**

మెదక్ పట్టణంలోని హన్మంత్రావు కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీ మరకత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు వైకుంఠ ఏకాదశి సందర్భంగా తన తల్లి తో కలిసి దర్శించు కున్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. భక్తులతో కలిసి దర్శనం చేసుకుంటూ ఆలయ నిర్వాహ కులతో మాట్లాడారు పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు ప్రజలంతా శాంతి యుతంగా భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు.








# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ మూవీపై చైనా అక్కసు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ఇటీవల సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. ఇదే ఈ కథకు మూలంగా తెలుస్తోంది. అయితే, దీనిపై తాజాగా చైనా అధికారిక మీడియా 'గ్లోబల్ టైమ్స్' అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరుపారేసుకుంది. ఈ మేరకు తమ సంపాదకీయంలో భారత సినిమాపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. గల్వాన్‌లో ఘర్షణలకు భారత బలగాలే కారణమంటూ తమ దేశాన్ని సమర్థించుకునే ప్రయత్నం చేసింది. భారత దళాలు అక్రమంగా తమ భూభాగంలోకి చొరబడి.. చైనా సైనికులపై దాడి చేశాయంటూ అసత్యాలు వల్లెవేసింది. తమ దేశానికి చెడ్డపేరు తెచ్చేందుకు భారత్ వాస్తవాలను వక్రీకరించి అంతర్జాతీయ సమాజాన్ని తప్పుదోవ పట్టించిందంటూ బూటకపు వ్యాఖ్యలు చేసింది. చైనా సార్వభౌమ భూభాగాన్ని రక్షించుకోవాలనే మా సైన్యం దృఢ సంకల్పాన్ని ఈ చిత్రం కదిలించలేదు అంటూ చైనా సైనిక నిపుణుడు సాంగ్ జాంగ్‌పింగ్ వ్యాఖ్యలను ఈ కథనంలో గ్లోబల్ టైమ్స్ ప్రస్తావించింది. ఐదేళ్ల క్రితం 2020 జూన్‌లో భారత్–చైనా సరిహద్దుల్లోని గల్వాన్ ప్రాంతంలో ఇరు దేశాల సైనికుల మధ్య భీకర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత జవాన్లపై చైనా సైన్యం మెరుపుదాడికి దిగడంతో మన దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ వీరోచిత పోరాటంలో తెలంగాణకు చెందిన కర్నల్ బిక్కుమళ్ల సంతోష్‌బాబుతో పాటు 20 మంది మన సైనికులు వీరమరణం పొందారు. చైనా వైపు కూడా ప్రాణనష్టం ఉన్నప్పటికీ.. దానిపై బీజింగ్ స్పష్టతనివ్వలేదు. ఈ ఘర్షణలను ఆధారంగా చేసుకునే 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. చావుకి భయపడడం ఎందుకు? అది అనివార్యం', 'సైనికులారా గుర్తుంచుకోండి.. మీకు గాయమైతే దాన్ని పతకంలా భావించండి. మృత్యువు ఎదురైతే వందనం చేసి 'ఈరోజు కాదు.. బహుశా మరోసారి' అని చెప్పండి అంటూ టీజర్‌లో సల్మాన్ చెప్పిన సంభాషణలు ఆకట్టుకున్నాయి.



# రోజూ వ్యాయామమే ఫిట్‌నెస్ రహస్యం

## వందో సినిమాపై నాగ్ ప్రత్యేక దృష్టి

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలు ఉన్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మథుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జునే. 66 ఏళ్ల వయసులోనూ ఫిట్‌గా కనిపిస్తూ యంగ్ హీరోలకు పోటీనిస్తుంటారు. తాజాగా ఆయన ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ఫిట్‌నెస్ సీక్రెట్ పంచుకున్నారు. తాను ఎప్పుడూ కడుపు మాడ్చుకొని డైటింగ్ చేయలేదు. వేళకు తింటాను. దానితో పాటు రోజూ కచ్చితంగా ఉదయం వ్యాయామం చేస్తాను. ఇప్పటికి 45 ఏళ్లుగా నేను జిమ్ చేస్తున్నాను. ఏరోజూ కూడా మిస్ అవలేదు. ఎప్పుడైనా ఆరోగ్యం బాలేక.. వెళ్లలేని పరిస్థితుల్లో ఉంటే తప్ప మిగతా రోజుల్లో కచ్చితంగా జిమ్‌కు వెళ్తా. అన్నిటికంటే ముఖ్యంగా నేను ఏ విషయాన్నైనా పాజిటివ్‌గా తీసుకుంటాను. ఎలాంటి సమస్య అయినా నన్ను నేను నిరుత్సాహపరుచుకోను అని చెప్పారు. ఇక 2025 గురించి నాగార్జున మాట్లాడుతూ తాను ఈ ఏడాది ఎంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. కెరీర్ పరంగానే కాకుండా పర్సనల్‌గానూ చాలా సంతోషంగా ఉన్నానన్నారు. ఇంతకుమించి తానేం కోరుకోవడం లేదన్నారు. ఈ సంవత్సరం అఖిల్ వివాహ బంధంలోకి అడుగుపెట్టారని.. అలాగే నాగచైతన్య– శోభిత ఒక్కటై ఏడాది పూర్తయిందన్నారు. వాళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందన్నారు. నాగార్జున కెరీర్ విషయానికొస్తే.. ఈ ఏడాదిలో ఆయన రెండు సినిమాల్లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన 'కూలీ'లో ఆయన నటించిన సైమన్ పాత్రకు మంచి ఆదరణ సొంతమైంది. అలాగే కుబేరలో మాజీ సీబీఐ అధికారి దీపక్‌తేజ్‌గా కనిపించి మెప్పించారు. ప్రస్తుతం తన 100వ సినిమా పనుల్లో నాగార్జున బిజీగా ఉన్నారు. అక్కినేని నాగేశ్వరరావు వారసుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాగార్జున, ఆ తర్వాత తనకంటూ ప్రత్యేకమైన శైలితో స్టార్ హీరోగా ఎదిగారు. రొమాంటిక్ హీరోగా, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, యాక్షన్, మాస్, భక్తిరస చిత్రాల వరకు అన్ని జానర్లలో నటిస్తూ ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. దశాబ్దాల కెరీర్‌లో ఎన్నో విజయాలను తన ఖాతాలో వేసుకున్న నాగ్ ఇప్పుడు తన కెరీర్‌లో అత్యంత కీలకమైన 100వ సినిమాతో బిజీగా ఉన్నారు. 'నా సామిరంగ' సినిమా తర్వాత వెంటనే 100వ సినిమా మొదలుపెట్టాల్సి ఉన్నా, ఇది మైలురాయి చిత్రం కావడంతో నాగార్జున ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కాస్త ఆలస్యం చేశారు. అయితే ఈ గ్యాప్‌లో ఆయన ఖాళీగా మాత్రం లేరు. ఇతర హీరోల సినిమాల్లో కీలక పాత్రలు, విలన్ రోల్స్ చేయడంతో పాటు బిగ్ బాస్ లాంటి షోలతో కూడా ఆడియన్స్‌కు ఎప్పటికప్పుడు దగ్గరగానే ఉన్నారు. ఇప్పుడు 100వ సినిమా విషయంలో పూర్తిగా ఎ÷–లాన్‌తో ముందుకు వెళ్తున్నారు. ఈ మైలురాయి చిత్రానికి కోలీవుడ్ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది.'కింగ్ 100' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా నెక్స్ట్ షెడ్యూల్ కేరళలో జరగనున్నట్లు సమాచారం.






# చిరంజీవి కామెడీ టైమింగ్‌ను చూస్తారు

## 'మన శంకరవరప్రసాద్ గారు' పై అనిల్ రావిపూడి

ఈ సంక్రాంతికి రానున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ఆడియన్స్‌ను కచ్చితంగా అలరిస్తాడని దర్శకుడు అనిల్ రావిపూడి భరోసాగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి హీరోగా తెరకెక్కుతోన్న చిత్రమిది. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా మూడో పాటను రిలీజ్ చేయనున్నారు. గుంటూరులో ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్ జరగనుంది. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో అనిల్ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. చిరంజీవిలో ఉన్న కామెడీ టైమింగ్ మరోసారి తెరపై చూస్తారు. ఆయన ఈ చిత్రం కోసం ఎంతో శ్రమపడి లుక్ మార్చుకున్నారు. చూసినవారంతా చరణ్‌కు తమ్ముడా అని అడుగుతున్నారు. ఈ సినిమాకు ఆయన లుక్ అలా రావడం నా అదృష్టం. ఇండస్ట్రీకి చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున నాలుగు మూలస్తంభాలు. వీరిలో ఏ ఇద్దరు కలిసి నటించినా అది గొప్పగా ఉంటుంది. 'మన శంకరవరప్రసాద్ గారు'లో వెంకటేశ్, చిరంజీవి కలిసి సందడి చేస్తారు' అని చెప్పారు. సంక్రాంతి అంటేనే సినిమాల పండగ. ఈసారి 'రాజాసాబ్'తో సందడి మొదలవుతుంది. దానికోసం నేను కూడా ఎదురుచూస్తున్నా. వాళ్లు ప్రారంభించిన పండగ సందడిని మేం కొనసాగిస్తాం.సినిమాను ఆదరించాలా, లేదా అనేది ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుంది. రివ్యూలు వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే. వాళ్లను నేను ఎప్పుడూ తప్పు పట్టను. ప్రేక్షకులను అలరించడమే నా లక్ష్యం. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఇప్పుడు ఫ్యాన్ వార్‌లు సాధారణం అయ్యాయి. ఏ హీరో సినిమా విడుదలైనా అవి జరుగుతూనే ఉంటాయి. అందుకే ట్రోల్ చేస్తుంటారు. వాటికి మనం స్పందించకుండా ఉంటే బాగుంటుంది. ఒకప్పుడు మనం అందరి చిత్రాలను ఆదరించాం. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. సోషల్ మీడియా వాడకం ఎక్కువయ్యాక ఈ ట్రోలింగ్ ఎక్కువైంది. పెద్ద హీరోల తర్వాతే మేము' అని అనడం ప్రభాస్ గొప్పతనానికి నిదర్శనం. అలా ఆలోచిస్తారు కాబట్టే ఆయన ఈరోజు పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. మేమందరం 'రాజాసాబ్'ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.




# రాజాసాబ్ పెద్ద మనసు

## రిద్ధికిచీర బహూకరించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, రిద్ధి కుమార్ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' పై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్లు, అప్‌డేట్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.ఈ క్రమంలో రీసెంట్‌గా హైదరాబాద్‌లో జరిగిన 'ది రాజా సాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరోయిన్ రిద్ధి కుమార్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కో హీరోయిన్లు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో కలిసి సందడి చేసిన రిద్ధి, వేదికపై మాట్లాడుతూ తాను కట్టుకున్న చీరను ప్రభాస్ గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పడంతో ఒక్కసారిగా హాల్ మొత్తం ఈలలు, చప్పట్లతో మార్మోగిపోయింది. ఈ విషయం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ కావడంతో నెటిజన్లు తెగ చర్చించుకున్నారు. 'ప్రభాస్ భోజనాలే కాదు? చీరలు కూడా గిఫ్ట్ ఇస్తారా?', 'రిద్ధి అంత స్పెషల్ ఏంటి?' అంటూ సరదా కామెంట్లు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో రిద్ధి కుమార్ ఆ చీర వెనుక ఉన్న కథను వివరించారు. రిద్ధి మాట్లాడుతూ? దీపావళి తర్వాత 'రాజా సాబ్' సెట్స్‌లో ఫస్ట్ టైమ్ అడుగుపెట్టాను. అది అక్టోబర్ 23. అదే రోజు ప్రభాస్ గారి బర్త్ డే. ఆయన అక్కడే ఉన్నారు. నేను ఆయనకు గిఫ్ట్ ఇవ్వాలని అనుకున్నాను. రెండు రోజుల తర్వాత దీపావళి పార్టీ జరిగింది. ఆ సమయంలో మారుతి సర్ 'ప్రభాస్ మీతో మాట్లాడతారు' అన్నారు. అలా తొలిసారి ఆయనతో ఫోన్‌లో మాట్లాడాను' అని తెలిపారు. ఆ కాల్ సమయంలో నేను ముంబైలో ఉన్నాను. బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలనుకుంటున్నానని చెప్పాను.